# కర్నూలు | నంద్యాల
# వార్త

8 ఆగస్టు 2025 శుక్రవారం పేజీలు 4


## ఎనిమిది పంపుల ద్వారా.. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ నీళ్ళు విడుదల..!



**నందికొట్కూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మల్యాల హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం నుండి ప్రధాన కాలువకు ఎనిమిది పంపుల ద్వారా నీటిని అధికారులు విడుదల చేశారు. మొత్తం 8 పంపుల ద్వారా 2700ల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లుగా జలవనరులశాఖ అధికారులు తెలిపారు, గత నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జలహారతి ఇచ్చి నీటిని విడుదల చేశారు. అప్పటి నుండి 4,5,పంపుల నుండి నీటిని వదిలిన అధికారులు గురువారం ఎనిమిది పంపుల నుండి నీటిని వదిలినట్లు తెలిపారు. బ్రాహ్మణకొట్కూరు ఫేజ్-2 ఎత్తిపోతల నుండి 10 పంపుల ద్వారా నీటిని వదిలినట్లు అధికారులు తెలిపారు.

## టీజీవి కళాక్షేత్ర కార్యక్రమాలు మరింత ఉన్నతంగా.. ముందుకు తీసుకెళ్లాలి

**కర్నూలు విద్య, ఆగష్టు 7, ప్రభాతవార్త:** టీజీవీ కళాక్షేత్రం నూతన కార్యవర్గం సంస్థ కార్యక్రమాలను మరింత ఉన్నతంగా ముందుకు తీసుకెళ్లాలని టీజీవీ కళాక్షేత్ర గౌరవ చైర్మన్ టీజీ వెంకటేష్ సూచించారు. గురువారం సి క్యాంప్ సెంటర్‌లో ఉన్న టీజీవీ కళాక్షేత్రంలో టీజీవీ కళా క్షేత్ర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా టీజీవీ కళాక్షేత్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. టీజీవీ కళాక్షేత్రం గౌరవ చైర్మన్‌గా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, గౌరవ సలహాదారుగా పారిశ్రామికవేత్త బివి రెడ్డి, రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య, మాంటిసోరి విద్యాసంస ్థల అధినేత రాజశేఖర్ అధ్యక్షులుగా పత్తి ఓబులయ్య, కార్యదర్శిగా యాగంటి ఈశ్వరప్ప, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా బాల వెంకటేశ్వర్లు, ఉపాధ్య క్షులుగా మహమ్మద్ మియా, దాశెట్టి శ్రీనివాసులు, కోశాధికారిగా రామస్వామి, సంయుక్త కార్యదర్శులుగా సంగా అంజనేయులు, ఇనాయతుల్లా, శివయ్యలతో పాటు మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎంపిక చేసిన కార్యవర్గానికి తోడు రానున్న రోజుల్లో కష్టపడి పనిచేసేవారిని చేర్చుకుంటామన్నారు. అనంతరం గౌరవ సలహాదా రులు బివి రెడ్డి, జి పుల్లయ్య, కెఎన్వి రాజశేఖర్ తదితరులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో టీజీవీ కళాక్షేత్రం ద్వారా కలలు, కళాకారు లను టీజీ వెంక టేష్ ప్రోత్స హించడం అభినందనీయ మన్నారు. టీజీవీ కళాక్షేత్ర అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.



# వెల్దుర్తిలో.. ప్రబలిన జ్వరాలు..!

- మంచాన పడుతున్న జనం..
- సీజనల్ వ్యాధులు చుట్టేస్తున్నాయి..
- వాతావారణ మార్పులతో పెరుగుతున్న వైరల్ జ్వరాలు..
- పారిశుద్ధ్య లోపమా,అధికారుల నిర్లక్ష్యమా..?





మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాలు ప్రబలి జనం .. మంచాన పడ్డారు. వాతావారణ మార్పులతో వైరల్ జ్వరాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. సీజనల్ వ్యాధులు వారిని చుట్టు ముట్టేస్తున్నాయి. మురికికాల్వలు నిండి రోడ్డుపై ప్రవహి స్తున్నాయి. దీంతో దోమలు పెరిగి పట్టణ ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. మరికొన్ని వార్డులలో చిన్న వాన కురిసినా.. మురికికాల్వలు నిండి ఉన్న వాటిని శుభ్రం చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్యలోపమా.. అధికారుల నిర్లక్ష్యమా అనేది జిల్లా అధికారులు తేల్చాల్సిఉంది.

**వెల్దుర్తి, ఆగస్టు7, ప్రభాతవార్త** మండల కేంద్రమైన వెల్దుర్తిలో గత వారం రోజులుగా జ్వరాలతో బాధ పడుతూ వెల్దుర్తి సిహెచ్‌సికి చిన్న, పెద్ద తేడా లేకుండా రోగులు వస్తున్నారు. ఆగస్టు5న 9వ వార్డుకు చెందిన సమ్రీన్ అనే చిన్నారి ఇంకా చికిత్స పొందుతుంది. రక్తకణాలు తక్కువగా ఉన్నాయని వైద్యులు చెప్పినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. 14వ వార్డుకు చెందిన యల్లేశ్వరి అనే చిన్నారి జ్వరంతో ఆసుపత్రిలో చేరి 3 రోజులుగా చికిత్స చేయించుకొని డిశ్చార్జ్ అయ్యారు. ఈనెల6న వెల్దుర్తి పట్టణానికి చెందిన యునిస్‌బాను, కొసనాపల్లికి చెందిన 10 ఏళ్ల బాలుడు హరిచంద్ర, 7న కొసనాపల్లికి చెందిన గోపాల్‌లు వెల్దుర్తి సిహెచ్‌సిలు అడ్మిట్ అయి వైద్యసేవలు పొందుతున్నారు. వెల్దుర్తి పట్టణంలోని పలువార్డులలో చిన్న వాన కురిసిన చిత్తడే అవుతుంది. మురికికాల్వలు నిండి రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. దీంతో దోమలు పెరిగి పట్టణ ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. మరికొన్ని వార్డులలో మురికికాల్వలు నిండి ఉన్న వాటిని శుభ్రం చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీస్‌క్వార్టర్స్ వెనుక వైపున ఎంపిపిఎస్ పాఠశాలకు సమీపంలోని కాలువ నిండి ఉన్నను ఆ కాల్వను శుభ్రం చేయడం లేదు. అదేవిధంగా రిలయన్స్ కార్యాలయం ఎదుట ఉన్న కాలువ వద్ద వాన కురిసిందంటే మురికి నీరు రోడ్డుపై ప్రవహించి ఆ ప్రాంతమంతా దుర్వాసనతో నిండి పోతుంది. పోలీస్‌స్టేషన్ ఎదుట సైత ం ప్రధాన రహదారిపైకి కాలువలు లేని కారణంగా వాన నీరు నిల ్వ ఉంటుంది. దీంతో వాహనదారులకు, బాటసారులకు, అటుగా వెళ్తున్న విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఇలా ఉంటే రోగాలు రావా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక సిహెచ్‌సి వైద్యశాల ఎదుట ఉన్న ఇళ్ల వద్ద కాలువలు లేని కారణంగా అక్కడక్కడ ఖాళీస్థలాలల వద్ద ఉన్న గుంతలలో మురికినీరు నిల్వ ఉండడం కూడా దోమలు పెరగడానికి కారణమవుతున్నాయి. దీంతో పట్టణ ప్రజలు జ్వరాలు, సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. దగ్గు, గొంతునొప్పి, ఒళ్లునొప్పులు, కీళ్ల నొప్పులు, జ్వరం, తలనొప్పి వంటి వాటి కారణంగా వెల్దుర్తి సిహెచ్‌సికి వైద్యసేవలకై నిత్యం వస్తున్నారు. మేజర్ గ్రామపంచాయతీలో 3 సచివాలయాలు ఉన్నాయి. దాదాపు 15 వేలకు పైగా ప్రజలు ఉన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ సైతం చేయడం లేదు. సంబంధిత అధికారులు పట్టణ ప్రజలకు సీజనల్ వ్యాధులపై, జ్వరాలపై తీసుకోవాల్సి న జాగ్రత్తలకు వివరించాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉంది. పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించాల్సి ఉంది.

## గుంతలు పడ్డ ఐరన్‌బండ, ఎన్నెకండ్ల రహదారి

**గోనెగండ్ల, ఆగస్టు, 7, ప్రభాతవార్త** మండల పరిధిలోని ఐరన్‌బండ, ఎన్నెకండ్లకు వెళ్లే రహదారి గుంతలు పడి రాళ్లు తెలి అధ్వానంగా మారిపోయింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట ద్విచ క్రవాహన దారులు, ఆటోలు గుంతలలో పడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. ఇదే రహదారి వెంట గోనెగండ్ల నుంచి ఐరన్‌బండ, ఎన్నెకండ్ల గ్రామాలకు బస్సు లు, ఆటోలు వెలుతుంటాయి కావున గుంతలు పడిన రోడ్డును బాగు చేయాలని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు. రహదారిని బాగుచేయాలని పలు మార్లు అధికారులు, నాయకుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఫలితం లేకుండా పోయింద న్నారు. రహదారి మొత్తం గుంతపడి పోవడంతో ద్విచక్ర వాహనాలను, ఆటోల రాక పోకలకు ఇబ్బందిగా మారిందని దీనికి తోడు ఈ గ్రామాల విద్యార్థులు చదువుకునేందుకు గోనెగండ్లకు రావాల్సి ఉండటంతో సైకిళ్లు, ద్విచక్రవాహనలు ఆటోలలో వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికై సంబందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## వరాలిచ్చే తల్లి..
# వరలక్ష్మి దేవి..!

- సౌభాగ్య వర ప్రదాయిని.. వరలక్ష్మి..
- ప్రత్యేక వ్రతాలకు ఆలయాలు సిద్ధం..
- భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు మహిళలు ఏర్పాట్లు..
- నేడు వరలక్ష్మి వ్రతం..

"మహాలక్ష్మి నమస్తుభ్యం..
నమస్తుభ్యం మహేశ్వరీ..
హరిప్రియే నమస్తుభ్యం
దయానిధే..
జయ పద్మ విశాలాక్షి జయత్వం
శ్రీపతిప్రియే..
జయ మాతర్మహలక్ష్మి
సంసారార్ణవ తారిణీ..



**కోసిగి, ఆగస్టు 7, ప్రభాతవార్త** వరాలిచ్చే, ఐశ్వర్య ప్రదాయిని వరలక్ష్మి వ్రతానికి, వ్రత పూజలకు మహిళలు సిద్ధమయ్యారు.. భక్తిశ్రద్ధ లతో ఆచరించే వ్రత నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకు న్నారు.. పూజాసామాగ్రి, పూలు, పండ్లు, ఇతర వస్తువుల కొనుగోలు చేసారు.. ప్రతి శ్రావణమాసం రెండవ శుక్రవారం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.. వరాలిచ్చే వ్రతాన్ని ఆచరించడానికి ఏ నిష్టలు, నియమాలు, మడులు అవసరం లేదు.. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రత ఉంటే చాలు..వరలక్ష్మి వ్రతం ఎంతో మంగళకరమైనది.. ఈ వ్రతాన్ని చేయడం వల్ల లక్ష్మిదేవి కృపాకటా క్షాలు కలిగి ఐశ్వర్యం, సకల శుభాలు కలుగుతాయని పెద్దలు చెబుతారు.. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి.. లక్ష్మిదేవి సంపదలనిచ్చే తల్లి.. సంపదలంటే కేవలం ధనం మాత్రమే కాదు. ధాన్య, పశు, గుణ, జా ్ఞక్ష సంపదలెన్నో ఉనన్నాయి.. వర అంటే శ్రేష్టమైన అనే అర్థం ఉంది.. శ్రావణ మాసం రెండో శుక్రవారం లేదా తదుపరి వచ్చే శుక్రవారం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.. తద్వారా లక్ష్మి ప్రసన్నత కలుగుతుంది.. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని మహిళలు పూజిస్తారు.. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించుకోవడం సంప్రదాయంగా వస్తోంది.. ఈ వ్రతాన్ని ముఖ్యంగా వివాహిత స్త్రీలు ఆచరిస్తారు.. సకల ఐశ్వర్యాలు లక్ష్మిదేవి అనుగ్రహంతో సిద్ధిస్తాయి కాబట్టి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం గృహిణులు ఈ వ్రతాన్ని నిర్వహిస్తారు.. ఈ పండుగ కోసం మహిళలు ఏడాదిపాటు ఎంతో ఓపికతో ఎదురుచూస్తారు.. వారం రోజుల ముందు నుంచే మహిళలు ఈ వేడుక నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించడం విశేషం..

**శుక్రవారం వరలక్ష్మికి ప్రీతికరం:**

లక్ష్మిదేవిని గురు, శుక్రవారాల్లో ప్రత్యేకంగా పూజిస్తారు..

ఈరోజుల్లో దేవిని ప్రసన్నం చేసుకుని ఆమె ఆశీస్సు లు పొందేందుకు వ్రతాలు చేస్తారు.. అంతేకాక లక్ష్మిదేవికి ప్రీతికరమైన స్తోత్రాలు, స్తుతులు పఠిస్తారు.. అయితే లక్ష్మి ఆరాధనకు శుక్రవారం మంచిదని భావించడానికి ఓ కారణం ఉంది.. రాక్షసుల గురువు శుక్రాచార్యుడు.. ఈ శుక్రాచార్యుడి పేరుపై శుక్రవారం ఏర్పడిందని పురాణాలు చెబుతున్నాయి.. శుక్రచార్యుడి తండ్రి భృగు మహర్షి.. ఈ భృగు మహర్షి బ్రహ్మదేవుడి సంతానంలో ఒకరు. ఇతను లక్ష్మిదేవికి తండ్రి కూడా.. అందుకే లక్ష్మిదేవికి భార్గవి అని పేరు కూడ వచ్చింది.. ఈ విధంగా లక్ష్మిదేవికి శుక్రాచార్యుడు సోదరుడు.. అందుకే శుక్రవారమంటే లక్ష్మిదేవికి ఎంతో ప్రీతికరమైనదని భావిస్తారు.. విష్ణు ఆరాధనలోనూ లక్ష్మిపూజకు ప్రాధా న్యం ఉంది.. లక్ష్మిదేవి అనుగ్రహం తో కాని...

• వివరాలు 2లో

## చేనేత సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

**: చేనేత అద్భుతమైన కళ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా. ఎమ్మెల్యే బీవీ**




**కర్నూలు, ఆగస్టు 07 ప్రభాతవార్త:** చేనేత సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గురువారం ఉదయం ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి చేనేత జాతీయ సంపదగా కొనసాగుతోందని, చేనేత అద్భుతమైన కళ అని, చేనేత కళాకారులు అందమైన డిజైన్లతో, రంగు రంగుల వస్త్రాలను సృష్టించి తరతరాలుగా అందిస్తు న్నారని ప్రశంసించారు.. దీని వెనుక కష్టం ఎంతో ఉందని, అయినా కూడా ఈ వృత్తిలో కొనసాగడం అభినందనీయం అని కలెక్టర్ తెలిపారు. టెక్స్టైల్ పార్క్ కొరకు గుర్తించిన 77 ఎకరాల్లో ప్రత్యేకంగా చేనేత సంక్షేమం కోసం 22 ఎకరాలను కేటాయించి, డిపిఆర్ సిద్ధం చేయడం చేయడం జరిగిందన్నారు. ఇందులో రూ.6 కోట్లతో ఏపీఐఐసి ఆధ్వర్యంలో రోడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతోంద న్నారు.. టిడ్కో గృహాల వద్ద ఒక ఎకరాలో వీవర్ శాల ను ఏర్పాటుచే సేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. చేనేత కార్మికులు స్వయం సహాయక సంఘాలు గా ఏర్పడితేనే చాలా సౌకర్యాలు, లబ్ధి చేకూరనున్నందున సంఘాలుగా ఏర్పడాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 2 వేల 457 మంది చేనేత కుటుంబాలకు ఉచితంగా నెలకు 200 యూనిట్లు అదే విధంగా మరమగ్గాలు ఉన్న కుటుంబాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉన్న 3611 చేనేత కార్మికులకు ప్రతి నెల 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం ప్రతి నెల రూ. 1.44 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.. సీడిపి పథకం కింద 484 మందికి రూ.78.24 లక్షల విలువగల మగ్గం పరికరాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముద్ర పథకం కింద 166 మందికి ఒకొకరికి 50 వేల రూపాయలు చొప్పున రూ.83 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. చేనేత వస్త్రాల పై విధిస్తున్న 5 శాతం జిఎస్టీ కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు.. త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 161 మందికి 2025 సంవత్స రమునకు రూ.18.08 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూలు కొనుగోలు పై 15 శాతం రాయితీ కూడా ఇవ్వడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఎమ్మిగనూరు ఎంఎల్ఏ జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ చేనేతకు పూర్వవైభవం తెచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని దేశ చరిత్రలో చేనేత పురిగా నిలిపిన మహానుభావుడు పద్మశ్రీ మాచాని సోమప్ప అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి చేనేత మగ్గాలు, చేనేత వర్గానికి, చేనేత కళాకారులకు ఒక సొసైటీని ఏర్పాటుచేసి, సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పోగు పోగుని దగ్గరకు చేసి ఒక అగ్గిపెట్టెలో చీరని ఇమిడ్చే విధంగా నేసే సామర్థం ఉన్న మీరు చేనేత కార్మికులు కాదు చేనేత కళాకారులకు ఎన్నోసార్లు చెప్పడం జరిగిందన్నారు. చీర ఎమ్మిగనూరు లో నేసి గద్వాల పేర్లేసుకోవడం జరుగుతోందన్నారు.. చేనేతలకు బ్రహ్మాండంగా పని కల్పించడమే కాకుండా ఆర్థికంగా కూడా బలోపేతం చేసే విధంగా ఈ టెక్స్టైల్ పార్క్ ఉండబోతుందన్నారు. శివన్న నగర్ లో కట్టిన టిడ్కో ఇళ్లను చేనేత కళాకారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పోతామన్నారు. టిడ్కో ప్రాంగణంలో ఒక్క ఎకరాలో వీవర్ శాల ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అదే విధంగా కొత్తగా మార్కెటింగ్ కూడా లింకప్ చేసే కార్యక్రమాన్ని కూడా చేయబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మగ్గాలపై విద్యుత్ సబ్సిడీ, జీఎస్టీ మాఫీ వంటి సహాయాలతో చేనేత వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రెండు చేనేత కుటుంబాలకు తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ 1.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, అంతలో పు ఈ సమస్యను కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లగా ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చెక్కులను కలెక్టర్ గారు అందజేశారన్నారు... కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, ఎల్ డి ఎం రామచంద్ర రావు, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజ రావు, ఎమ్మిగనూరు చేనేత సొసైటీ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కృత్రిమ కొరతపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్షా సమావేశం

**: రైతులకు అసరమైన మేర యూరియాను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..**

**నంద్యాల ఆగస్టు 7 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో యూరియా కృత్రిమ కొరతపై వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్షా సమావేశం రైతులు యూరియా కొరత అంశంపై సకాలంలో స్పందించి, వ్యవసాయశాఖ మంత్రి అచ్చె న్నాయుడు దృష్టికి తీసుకెళ్లిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి త్వరలో నంద్యాల జిల్లాకు 10 వేల మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు కృత్రిమ కొరతను నివారించేందుకు రైతులు అవసరం మేరకే యూరియాను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు, ప్రభుత్వ చొరవతో ముందుగా సాగు నీరు విడుదల కావడంతో అంచనాకు మించి జిల్లాలో పెరిగిన పంట సాగు పంట సాగు విస్తీర్ణం పెరగడంతో అభద్రతభావంతో అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేసిన రైతులు అపోహలతో యూరియా కృత్రిమ కొరత సృష్టించడంతో.. కొంతమంది రైతులు ఇబ్బంది పడుతున్నారన్న మంత్రినంద్యాల జిల్లాలో ప్రతి రైతుకు అవసరమైన మేరకు యూరియాను అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి భరోసా వ్యక్తం చేశారు.. నేడు బనగానపల్లెలో కృత్రిమ యూరియా కొరతపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలో రైతులు అభద్రతాభావంతో



అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేసి, కృత్రిమ కొరత సృష్టించవద్దని మంత్రి రైతన్నలకు విజ్ఞప్తి చేశారు.. ఈ ఏడాది పంటలు ఎక్కువగా సాగైన క్రమంలో భవిష్యత్తులో యూరియా కొరత ఏర్పడుతుందనే ముందు చూపుతో చాలా మంది రైతులు అదనంగా యూరియా కొనుగోలు చేసి, భద్రపరచడం సరికాదని మంత్రి పిలుపునిచ్చారు.. దీని వలన కొంతమంది రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడే పరిస్థితులు ఉత్పన్నమవుతు న్నాయన్నారు.. ఈ కృత్రిమ కొరతను నివారించేందుకు రైతులు తమకు అవసరం ఉన్నమేరకే యూరియాను కొనుగోలు చేయాలన్నారు..ఈ అంశంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో మంత్రి ప్రత్యేకంగా ఫోన్ లో మాట్లాడి, నంద్యాల జిల్లాకు రావాల్సి న 10 వేల మెట్రిక్ టన్నులు యూరియాను సాధ్యమైనంత త్వరగా సరఫరా చేయాల్సి ందిగా కోరడం జరిగింది.. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు త్వరలో నంద్యాల జిల్లాకు ఇవ్వాల్సి న 10 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ నెలలో దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయనున్న క్రమంలో.. యూరియా దొరకదనే అపోహాలకు రైతులు లోనుకావద్దని మంత్రి హితవు పలికారు.. ప్రతి రైతుకు అసరమైన మేరకు యూరియాను అందించే బాధ్యత మా కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. నంద్యాల జిల్లాలో గత ఏడాది కన్నా ఈ సంవత్స రము ముందస్తుగా వర్షాలు కురవడంతో... మే, జూన్ నెలల నుంచే నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ డివిజన్ లలో మొక్కజొన్న, మినుము, సోయాబీన్ సాగు విస్తీర్ణము పెరిగింది... జిల్లాలో సాధారణ విస్తీర్ణం 238453 హెక్టార్లు కాగా, ఇప్పటివరకు 161919 హెక్టార్ల మేరకు పంట సాగు చేయడం జరిగింది. అదే సమయంలో జిల్లాలో ముందుగా వర్షాలు కురవడం, కాల్వలకు సాగు నీరు జూలై మాసంలో విడుదల చేయడం వల్ల పంట విస్తీర్ణం గతేడాదితో పోలిస్తే దాదాపు ఆగష్టు మొదటి వారానికి 55000 హెక్టార్లు గత ఏడాది కంటే ఎక్కువగా సాగు చేయడం జరిగింది. అంతేకాకుండా ఈ సంవత్స రం దాదాపుగా 75,000 హెక్టార్లలో వరి సాగు జరుగుతుందని అధికారులు అంచనా వేశారు.. అంటే సాధారణ సాగు కన్నా 15,000 హెక్టార్లు అధికంగా ఉంటుందని అంచనా.. మొక్కజొన్న పంట గత సంవత్స రం కంటే 20,000 హెక్టార్లు లలో అధికంగా సాగు చేయబడుతుంది. మంత్రితో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో దీ.తి.వీ వెంకటేశ్వర్లు, కోవెలకుంట్ల తిదీతి సుధాకర్, నంద్యాల తిదీతి ఆంజనేయులు, బనగానపల్లి, కోవెలకుంట్ల, సంజామల మండల తివీ లు పాల్గొన్నారు...

## నేటి నుంచి మంత్రాలయం రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలు..

**- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**మంత్రాలయం, ఆగస్టు07, ప్రభాతవార్త,** మంత్రాలయం రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్స వాల ఏర్పాట్లపై మఠం పరిసర ప్రాంతాలు, తుంగభద్ర నదీ తీరం, ఉత్స వాలకు చేస్తున్న ఏర్పాట్లను గురువారం జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పరిశీలించారు. స్థానిక పోలీసు అధికారులతో కలిసి పర్యవేక్షించారు. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే మంత్రాలయం రాఘవేంద్రస్వామి 354వ సప్త రాత్రోత్స వాలు సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించినట్లు ఎస్పీ తలెఎఇపారు. భక్తులు, చిన్నారులు, ప్రజలు తుంగ భద్ర నది వరద ఎక్కువగా ఉన్నప్పుడు నదిలోకి వెళ్లకుండా ప్రపమత్తంగా ఉండేలా చూడాలని పోలీసు అధికారులకు సూచనలు చేశరు. తుంగభద్ర నది తీరంలో పోలీసులు, మఠం సిబ్బంది 24 గంటలు జాగ్రత్తగా బందోబస్తు నిర్వహించాలన్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను, ట్రాఫిక్ పార్కింగ్ ప్రదేశాలు, క్యూలైన్‌లు, వీఐపీల ప్రోటోకాల్ గురించి సీఐ రామాంజులు, ఎస్‌ఐ శివాంజల్ వివరించారు. ఎస్పీ వెంట ఎమ్మిగనూరు డీయస్పీ భార్గవి, స్పెషల్ బ్రాంచ్ సీఐ తేజమూర్తి, మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్‌ఐ శివాంజల్, మఠం ఏఏఓ మాధవశెట్టి ఉన్నారు.

# రైతులను దివాళ తీయించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి..!



**రుద్రవరం, ఆగష్టు 7, ప్రభాతవార్త ః**
రైతులను దివాళ తీయించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రమేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రుద్రవరం మండల మహాసభ చిన్నకంబలూరు మెట్టవద్ద గల ఫంక్షన్ హాల్లో సంఘ జిల్లా కార్యదర్శి టి రామచంద్ర అధ్యక్షతన నిర్వహించారు. సభ ప్రారంభంలో హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త జాతీయ రైతు కమిషన్ కార్యదర్శి ప్రొఫెసర్ స్వామినాధన్ శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం రైతులనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి రమేష్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టెవిధంగా రైతులందరు దివాళతీసేవిధంగా ఉన్నాయన్నారు. అనునిత్యం అధాని, అంబాని లాంటి కార్పొరేట్ కంపెనీల లాభాలు పెంచేవిధంగా రైతుల కడుపులు కొట్టెవిధంగా ఉన్నాయన్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో ఎరువుల సబ్సిడిలు తగ్గించడం వల్ల విత్తనాలు, ఎరువులు పురుగు మందుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదని ప్రకటించిన మద్దతు ధరలు అమలుజరగడం లేదు ఫలితంగా అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులందరు సంఘటితంగా ఉద ్యమిస్తేనే రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టగలరన్నారు. అన్నిరకాల పంటలకు భీమా ప్రిమియం చెల్లింపులు ప్రభుత్వమే చేయాలన్నారు. రైతాంగం మొక్క అన్ని రకాల సమస్యలను పరిష్కారం చేసుకోవడం రైతులు రాజకీయాలకతీతంగా సంఘాలు నిర్మించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గురెడ్డి కేశాలు, హరినారాయణ, ఉశేన్ బాష, నాగేశ్వర్‌రావు, డి మల్లేష్, నాగేష్, కమ్మన్న, నరేష్, రామకృష్ణ, హనుమంతుతో పాటు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరాలిచ్చే తల్లి.. వరలక్ష్మి దేవి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** విష్ణుమూర్తిని దరిచేరలేము..సదాచారం, సత్‌ప్రవర్తన లక్ష్మిదేవికి ఆహ్వానాలు.. ఇవి ఉంటే లక్ష్మిదేవి, విష్ణుమూర్తి అనుగ్రహాలను పొందవచ్చని వేదపండితులు తెలుపుతున్నారు..

**వ్రతం ఆచరించే విధానం:** ఏటా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు.. ఆ రోజున అవకాశం లేని వారు అదే మాసంలో పౌర్ణమి తర్వాత కూడా వచ్చే శుక్రవారం రోజుల్లో ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.. అదే విధంగా శ్రావణ మాసంలో వ్రతం ఆచరించేందుకు వీలుకాని వారు దసరా నవరాత్రుల్లో నిర్వహించుకుంటారు. భక్తి శ్రద్దలతో వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తే అమ్మవారు సకల సౌభాగ్యాలను కలుగజేస్తుందని మహిళల నమ్మకం.. కాగా వ్రతం నిర్వహించేందుకు ముందు రోజునే మహిళలు తమ ఇళ్లను శుభ్రం చేసి వాకిళ్లకు శుభప్రదంగా మామిడి తోరణాలు కట్టి, పసుపు, కుంకుమలతో సుందరంగా అలంకరిస్తారు..పూజా మందిరం వద్ద ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి మండపంపై బియ్యం పిండితో ముగ్గు వేసి కలశాన్ని ఏర్పాటు చేస్తారు.. అమ్మవారి విగ్రహం, లేదా ప్రతిమ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అలంకరిస్తారు.. పూజా సామాగ్రిలో భాగంగా పసుపుతో గణపతి ప్రతిమ, అక్షింతలు తయారు చేస్తారు.. కలశంపై కొబ్బెరకాయ ఉంచి దానిపై వస్త్రాన్ని చుడుతారు.. అమ్మవారి రూపం వచ్చే విధంగా నగలను అలంకరిస్తారు.. పూజలో వినియోగించేందుకు అక్షింతలతో పాటు 9 రకాలు పూలు, 9 రకాలు నైవేద్యాలు, 9 రకాల పత్రిని సమకూర్చుకుంటారు..

ఒకవేళ పత్రి, పూలు అందుబాటులో లేకపోతే వాటి పేరుతోనే అక్షింతలనే అమ్మవారికి సమర్పిస్తారు.. "ఓం శ్రీ మహాలక్ష్మీ దేవ్యే నమ:" అనే మంత్రాన్ని 108 సార్లు భక్తి శ్రద్దలతో పఠిస్తారు.. అదే విధంగా మహాలక్ష్మి అష్టోత్తరం, సహస్ర నామాలతో పూజించి నేవేద్యాలు సమర్పిస్తారు.. పూజా కార్యక్రమానికి వచ్చిన ముత్తయిదువులకు పసుపు, కుంకుమ, తాంబూలం, తోరణం, గాజులు, శక్తి మేరకు ముఖ్యులకు వస్త్రాలు పెట్టి వారి దీవెనలు పొందుతారు..

# 15 నుంచి ఆర్టీసీలో స్త్రీ శక్తి పథకం అమలు

**– ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫిక్**

**ఆదోనిలీగల్, ఆగస్టు07, ప్రభాతవార్త;**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం ఆర్టీసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 15 నుంచి లాంఛనంగా అమలవుతున్నట్లు ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్‌రఫిక్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఆర్టీసీ డిపో కార్యాలయంలో డిపో సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలెఇపారు. ఆర్డినరీ, సిటీ బస్సు, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. నాన్ స్టాఫ్ బస్సులకు అనుమతులు ఉండవన్నారు. ఈ స్త్రీ శక్తి పథకం మన రాష్ట్ర సరిహద్దుల వరకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సంబంధించిన ఆర్టీసీ నిబంధనలు తెలియజేశారు. ఏపీ వాసులై ఉండడంతో పాటు మూడు రకాల అర్హతలను ప్రకటించారు. ఆధార్‌కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డులు ఉండాలన్నారు. పైన కనబరిచిన వాటిల్లో ఏ ఒక్కటి ఉన్నా బస్సు ప్రయాణానికి అర్హులవుతారని తెలిపారు. అర్హులైన స్త్రీలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డిపో మేనేజర్ ఆర్టీసీ డిపోలోని బస్సులను ఎప్పటికప్పుడు జాగ్రత్తఆ చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.

# పల్లె మేజర్ గ్రామ పంచాయితీలో ప్రభుత్వ మరుగుదొడ్లు కరువు

**– సిపిఐ మండల కార్యదర్శి శివయ్య**

**బనగానపల్లె, ఆగష్టు 7,ప్రభాతవార్తః**



మేజర్ గ్రామ పంచాయితీ బనగానపల్లెలో ప్రభుత్వ మరుగుదొడ్లు కరువని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య విమర్శించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శివయ్యమాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం బనగానపల్లెకు ప్రతిరోజు వేల మంది ప్రజలు పట్టణానికి వస్తుంటారని ఇక దినసరి మార్కెట్ జరిగే మంగళ, శనివారాల్లో ఎక్కువ మందిప్రజలు పట్టణంలోని కూరగాయాల మార్కెట్‌కు వస్తుంటారని తెలిపారు. పట్టణంలో కేవలం ఆర్టీసీ బస్టాండ్‌లో మాత్రమే ప్రభుత్వ మరుగుదొడ్లు ఉన్నారు. ప్రధాన కూడల్లో బేతరంచెర్ల రోడ్డు కూడలి, జిఎం టాకీస్ కూడలి, పాతబస్టాండ్ కూడలిల్లో ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించాలనా న్నరు, గ్రామ పంచాయితీకి ప్రతి సంవత్సరం లక్షల్లో ఆదాయం వస్తున్నా కనీసం మౌలిక సదుపాయాల్లో మరుగుదొడ్లు నిర్మించకుండా విస్మరించిందన్నారు. తక్షణమే మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కోలుకోలేక వ్యక్తి మృతి

**కొత్తపల్లె, ఆగష్టు 7, ప్రభాతవార్తః**



పురుగుల మందు తాగి కోలుకోలేక ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని నాగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కొత్తపల్లె ఎస్ఐ జయశేఖర్ తెలిపిన వివరాల మేరకు నాగంపల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాసులు (58) భార్య సరోజమ్మ పేరుమీద ఉన్న 4 ఎకరాల భూమిని తమ ముగ్గురు కుమారుల పేరు మీద రిజిష్టర్‌చేయిస్తానని అనగా లేదు తనపేరుమీద ఉండాలని వివాదానికి పాల్పడి ఈనెల 5 రాత్రి పొలాల్లోకి వెల్లి పరుగులమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. అటువైపు వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడికి చేరుకొని కర్నూలు ప్రభుత్వానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మృతిచెందాడు. మృతుడు భార్య సరోజమ్మఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జయశేఖర్ వెల్లడించారు.

# స్వామినాధన్ కమిషన్ సిఫారసులు అమలుచేయాలి

**పాములపాడు రూరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త ః**



స్వామినాధన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు స్వామన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలయ్యలు అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. భారతదేశంలో వ్యవసాయ రంగంలో ఆయన పరిశీలించిన చేసిన సిఫారసులు వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తెస్తాయన్నారు. కమిషన్ చైర్మన్‌గా స్వామినాధన్ 1980-85 మధ్యకాలంలో భారతదేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. గోదమ, వరి నూతన వంగడాల ప్రభావాలతో రైతుల వ్యవసాయాన్ని మలుపు తిప్పిందన్నారు. భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార కొరతను తీర్చేందుకు రైతులకు వ్యవసాయ రంగానికి సంబంధించిన అనేక అంశాలను ప్రభుత్వానికి నివేధిక అందించారని ఆయన సేవలను కొనియాడారు. నాయకులు మేకల రాజు, శివన్నలు పాల్గొన్నారు.

# సాంకేతికతతో కూడిన సర్వే చేపట్టేందుకు చర్యలు

**– డీపీఓ జి.భాస్కర్ – కరివేముల గ్రామాన్ని సందర్శించిన డీపీఓ**

**దేవనకొండ, ఆగస్టు07, ప్రభాతవార్త;**



గ్రామాల్లో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు డీపీఓ జి.భాస్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని కరివేముల గ్రామాన్ని సందర్శించారు. అధికారులతో కలిసి సర్వేకు సంబంధించిన విషయాలపై చర్చించారు. డీపీఓ మాట్లాడుతూ సామాజిక-ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర రంగ పథకంగా 2020 ఏప్రిల్ 24న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఆస్తి డేటాను సేకరించేందుకు డ్రోన్‌లతో సహా వివిధ సాంకేతికతను ఉపయోగించారన్నారు.ఈ పథకం ద్వారా కరివేముల, చెల్లెచెలిమల గ్రామాలు ఎంపిక చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్తి హక్కుల గురించి నివాసితులకు తెలియజేశారు. డీపీఓ వెంట డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, పంచాయతీరాజ్ ఏఈ ఉదయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పదవివిరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

**– ఘనంగా ఫ్రెషర్స్ డే**

**బండిఆత్మకూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త ః**



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేథమెటిక్స్ లెక్షరర్‌గా పనిచేస్తున్న రామసుబ్బారెడ్డి దంపతులకు కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఏదోఒకరోజు పదవి విరమణ పొందాల్సిందేనన్నారు, ఉపాధ్యాయ వృత్తిలో గత 30 సంవత్సరాలు విద్యార్థులకు ఎనలేని సేవలు అందించారన్నారు. మేథమేటిక్స్ సబ్జెక్టుపై విద్యార్థులకు ప్రత్యేక బోధనలు చేసి విద్యార్థులు మంచి ప్రగతి సాధించేలా కృషిచేశారన్నారు. అనంతరం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఘనంగా ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. అనంతరం ఆటపాటలతో తోటి విద్యార్థులతో పంచుకున్నారు. రఘునాథ్‌రెడ్డి, నసిరుద్దిన్, సురేష్, ప్రసాద్, శివరామకృష్ణా, మౌలాలి, కిరణ్, జయమ్మ, రామతులసి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాల్మీయి బోయల ఎస్టీ విషయంలో ఇండియా బ్లాక్ మద్దతు కోరిన ఏపీవీబీఎస్ నాయకులు

**– ఏపీ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి సహకరించండి**

**– ఏపీవీబీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతినాయుడు**

**ఆలూరు, ఆగస్టు07, ప్రభాతవార్త ;**



ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి సహకరించాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపీవీబీఎస్) రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతినాయుడు అన్నారు. వాల్మీకి బోయల ఎస్టీ విషయంలో ఇండియా బ్లాక్ మద్దతును కోరారు. ఈ సందర్భంగా గురువారం ఢిల్లీలో ఇండియా బ్లాక్ ఎంపీలను, వివిధ పార్టీల అధ్యక్షులను, ముఖ్య నాయకులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. క్రాంతినాయుడు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అత్యంత మోసపోయిన జాతి వాల్మీకి బోయ జతి అని, 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వ సమయంలో గవర్నర్ ప్రసంగం మరియు మద్దతుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సత్యపాల్ కమిటీ రిపోర్టు, కారెం శివాజీ, ఏపీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ నివేదికల ఆధారంగా తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. ఆ తరావ్త వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2023లో వన్ మ్యాన్ కమిషన్, ఎస్టీ కమిషన్ రిపోర్ట్‌తో ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపిందన్నారు. ఆ తర్వాత కేంద్రం కొన్ని కామెంట్స్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి రెండు సార్లు వెనక్కు పంపడంతో సమస్య పరిష్కారం కాకుండా అలానే ఉండిపోయిందన్నారు. ఇప్పటికైనా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఏపీవీబీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు వాల్మీకి అర్జున్, అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆధవయ్య, ప్రధాన కార్యదర్శి తలారి ఆదినారాయణ, గౌరవాధ్యక్షులు అంకె రామలింగమయ్య, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, ఆలూరు యువజన విభాగం అధ్యక్షుడు వీరేష్ పాల్గొన్నారు.

# ఏవరు పట్టించుకోరు వీధి దీపాలు వెలగవు

**కొత్తపల్లె, ఆగష్టు 7, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామ బీసీ కాలనీలో వీధి దీపాలు వెలుగక అంధకారంతో ఇబ్బందులు పడుతున్నారు. సుమారు రెండు నెలల నుండీ వీధి దీపాలు వెలగడం లేదని రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడుతున్నామనా న్నరు. సీసీ రహదారులు లేక వర్షం పడితే రహదారులు బురదమయంగా మారుతున్నాయని చీకట్లో జారిపడుతున్నామని కాలనీ వాసులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. విషసర్పాలు ఇళ్ళలోకి వస్తున్నాయని అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగే చేయాలని వారు కోరుతున్నారు.

# రోడ్లపై తిరుగుతున్న పశువుల నుంచి ప్రజలను కాపాడాలి

**ఆలూరు, ఆగస్టు07, ప్రభాతవార ;**




ఆలూరు పట్టణంలో నిత్యం స్వైర్యవిహారం చేస్తూ ప్రజల ప్రాణాలను తీస్తున్న పశువుల నుంచి రక్షణ కల్పించాలని సీపీఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కె.పి.నారాయణస్వామి డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో గంటపాటు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఆలూరు గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గోవిందదాస్ కుమారుడు పద్మనాభదాసు మెయిన్ రోడ్డులో కాలినడకన వస్తుండగా ఎద్దు పొడిచి దుర్మరణం చెందాడన్నారు. ఇలా అనేకమార్లు చెక్‌పోస్టు ప్రాంతం, బస్టాండు ప్రాంతాల్లో పశువులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయన్నారు. ప్రజలపైకి వస్తూ దాడులు చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్లపై సంచరిస్తున్న పశువులను పట్టుకుని, వాటి యజమానులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. సీపీఎం ఆలూరు ప్రాంతీయ కమిటీ నాయకులు మైనా, నాయకులు కష్ణ, ఈరన్న, నాగరాజు, వీరేష్, సేకంబి, ఎస్ఎఫ్ఐ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు నరసింహులు పాల్గొన్నారు.

# వరుణదేవుడు కరుణించాలని ప్రత్యేక పూజలు

**– 24 గంటల పాటు మంత్రభజన**

**ఆస్పరి, ఆగష్టు 7, ప్రభాతవార్త :**



వరుణదేవుడు కరుణించాలని భక్తులు రైతులు, గ్రామస్తులు, వేదమాత గాయత్రిదేవికి గురువారం ప్రత్యేక చేశారు. గాయత్రిదేవి నామ స్మరణతో రామతీర్థం మారుమ్రోగింది.మండల పరిదిలోని శంకరబండ గ్రామ సమీపంలో రామతీర్థం కొండపై వెలసి వేదమాత గాయత్రీదేవి ఆలయంలో గంగపూజ, కలశస్థాపన, 24 గంటల పాటు గాయత్రీదేవి మంత్ర జపం, హోమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆలయ నిర్వామాకులు రూపమోహన్ శర్మ మాట్లాడుతు ప్రతి ఏడాది వరలక్ష్మిదేవి వ్రతం సంధర్భంగా గ్రామస్తులు భక్తుల సమాకారంతో ఆలయంలో విశేష పూజలు వ్రతాలు గాయత్రీదేవి భజన హోమం 118 బిందెలతో జలాభిషేకాలు నిర్వహిస్తామన్నారు. సయంత్రం మహిళలు, ఉవకులు స్తానిక లింగమయ్య ఆలయం నుంచి వేళతాళాలతో పెద్ద ఎత్తున నీటి బిందెలతో తరలి వచ్చి అమ్మవారికి సమరించారు. వరుణదేవుడు కరుణించి వర్షాలు కురిసి పంటలు పండాలని భక్తులు నీటి బిందెలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పణ చేసి పూజలు మహిళలు తెలిపారు. భక్తులకు అలయ నిర్వాహకులు అన్నదాన వితరణ చేశారు. గ్రామ సర్పంచి విజయలక్ష్మి, గ్రామ పెద్దలు లక్ష్మికాంతరెడ్డి, ముత్యాలరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ననాగేంద్రరెడ్డి, రామచంద్రన్న, మాదవకృష్ణ, గుర్రప్ప, నాగేంద్ర, రామాంజనేయులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళా శక్తియాప్‌ను ఉపయోగించుకోవాలి

**కోవెలకుంట్ల, ఆగష్టు 7, ప్రభాతవార్తః**



ప్రతి మహిళా శక్తియాప్‌ను ఉపయోగించుకోవాలని జిల్లా ఎస్పీ అదేశాల మేరకు నంద్యాల మహిళా పిఎస్ సిఐ గౌతమి మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మహిళలందరు శక్తియాప్‌ను వినియోగించుకోవాలని అలాగే సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాలని సైబర్ నేరానికి ఏవరైనా గురయితే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని అలాగే దయల్ 112 గురించి బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించిప్రస్తుత సమాజంలో మహిళలపై జరిగే నేరాల గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలు పనిచేసే చోటుకు ప్రయాణించేవిషయంలో రోడ్డు భద్రత నియమాలు పాటిస్తు పనిచేసే చోటు భద్రత కలిగి ఉండాలని చెప్పారు. ఈసమావేశంలో మహిళా పిఎస్ సిఐ గౌతమితో పాటు కోవెలకుంట్ల ఎస్ఐ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో ఇన్నర్‌రింగ్ రోడ్డు పనుల పరిశీలన

**: మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ : పట్టణ ప్రజలకు కావాల్సిన సదుపాయాలు కల్పించడమే లక్ష్యం.. : కేజీ రోడ్డు నుంచి నంద్యాల టర్నింగ్ వరకు రూ.3కోట్లతో ఇన్నర్‌రింగ్ రోడ్డు పనులు ప్రారంభం..**

**ఆత్మకూరు, ఆగష్టు07, ప్రభాతవార్త :**



పట్టణంలో పురపాలక సంఘం ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా కృషి చేస్తున్నామని మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కేజీ రోడ్డు నుంచి తిక్కయ్యస్వామి దర్గా, గాంధీపార్కు, రాజావీధి, నంద్యాల టర్నింగ్ వరకు రూ.3కోట్ల నిధులతో కొనసాగుతున్న ఇన్నర్ రింగ్ రోడ్డు పనులను పరిశీలన చేశారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా మున్సిపల్ అధికార యంత్రాంగం ప్రత్యేకొ చొరవ తీసుకుందని గుర్తు చేశారు. ప్రజలకు 24వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించే విదంగా మున్సిపల్ కౌన్సిల్ బృందం ముందుకు వెళ్తొందన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో ట్రాఫిక్ జామ్ నియంత్రణ చేసేందుకు ఇన్నర్‌రింగు రోడ్డు నిధులు మంజూరు చేయించి కౌన్సిల్ ఆమోదంతో పనులను ప్రారంభించిన్నట్లు తెలిపారు. నిర్ణిత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోని వస్తామని తెలిపారు. వీరి వెంటా మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, కాంట్రాక్టర్ ఉపేంద్రారెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఏఈ షాహీద్, వర్క్ఇన్స్‌పెక్టర్ రాజేష్, పాల్గోన్నారు.

# క్యూలైన్‌లో దారికి అడ్డంగా స్వామివారి చిత్రపటాలు

**– పట్టించుకోని ఆలయ అధికారులు**

**కౌతాళం, ఆగస్టు07, ప్రభాతవార్త;**



శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామివారి ఆలయంలో భక్తుల కోసం క్యూలైన్‌లు ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ క్యూలైన్‌లలో ఉరుకుంద ఈరన్నస్వామివారి చిత్రపటాలను అడ్డంగా పారవేయడంతో భక్తులు ఆ పటాలను దాటుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# తల్లిపాలే బిడ్డకు అమృతం

**– సూపర్‌వైజర్ లక్ష్మీశైలజ**

**బనగానపల్లె, ఆగష్టు 7, ప్రభాతవార్తః**



మండలంలోని వెంకటాపురం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు గురువారం సూపర్‌వైజర్ లక్ష్మీశైలజా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ లక్ష్మీశైలజా నవజాత శిశువుకు తల్లిపాలు పట్టించడం అత్యంత శ్రేయస్కరమని తెలిపారు. తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని తల్లిపాలతో కలిగే అపారమైన ప్రయోజాల గురించి గర్భిణిలకు తల్లులకు ఆమె వివరించారు. శిశువు పెట్టిన మొదటి గంటలోను ముర్రుపాలు పట్టించాలన్నారు. ఈముర్రుపాలు బిడ్డకు ఒక రక్ష కవచంలా పనిచేసి అనేక రకాల వ్యాధుల నుండి కాపాడుతాయన్నారు. అలాగే డబ్బాపాలు, పోతపాల వల్ల కలిగే అనర్థాలు ఆరోగ్యసమస్యల గురించి వివరించారు. తల్లిపాల వల్ల శిశుయొక్క రోగనిరోధక శక్తి పెరుగుతుందని బవిష్యత్తుల స్థూలకాయం, మధుమేహం వంటి వ్యాధుల బారీనపడే అవకాశం తగ్గుతుందన్నారు. ఆశా వర్కర్ రామలక్ష్మీ, అంగన్‌వాడీ వర్కర్‌లు వెంకటలక్ష్మీ, మేనక, గర్భిణిలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండ చూడాలి..

**కొత్తపల్లె, ఆగష్టు 7, ప్రభాతవార్తః**



ఇంటి పక్క పరిసరాల్లో నీరు నిల్వవుండకుండా చూసుకోవాలని జిల్లా మైక్రోబయాలజీ వైద్యులు సచిన్ సుమంత్ సూచించారు. ఆయన గత వారంరోజులుగా జ్వరాలబారీన పడుతున్న గువ్వలకుంట్ల ఎస్సీ కాలనీని సందర్శించారు. అయితే ఆ విషయజ్వరాలు తగ్గకపోవడం లేదని దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గురువారం వ్యాధుల నిర్మూలన రిసర్చ్ బృందాన్ని గువ్వలకుంట్ల గ్రామానికి పంపి విషజ్వరాల లక్షణాలపై పరిశీలన చేయించారు. ఈసందర్భంగా సచిన్ సుమంత్ మాట్లాడుతూ విషజ్వరాలు నీటి కలుషీతం వల్ల వచ్చాయా దోమకాటు వల్ల వచ్చాయా తెలుసుకునేందుకు ముందుగా వ్యాధి గ్రస్థులకు ప్రస్తుతం వ్యాధితో బాధపడుతున్నవారికి రక్తసేకరణ చేశామన్నారు. వీటిని వ్యాధి నిర్ధారణ పరీక్షలు పంపుతామని అనంతరం ఈ వ్యాధులు ఎందుకు ప్రభలుతున్నాయో తెలియజేస్తామన్నారు. కాలనీ వాసులు ఇండ్ల వద్ద పరిసరప్రాంతాలు నీటి కుంటలు లేకుండా, మురికినీరు నిల్వఉండకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యాధికి గల కారణాలు తెలుసుకొని మెరుగైన వైద్యసేవలు అందిస్తామన్నారు. ఈయన వెంట జనరల్ ఫిజిషయన్ శంకర్ నరేన్, కమ్యూనిటి మెడిషిన్ డాక్టర్ జాహ్నవి, డిస్ట్రిక్ ఏపీడమాలజిస్టు రమేష్, కొత్తపల్లె వైద్యాధికారులు దీప నాగవేణి,మహమ్మద్ బేగ్, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు ఉన్నారు.

# సైడ్ కాలువ నిర్మాణ పనులు ప్రారంభం..

**– హర్షం వ్యక్తం చేసిన ప్రజలు**

**దేవనకొండ, ఆగస్టు07, ప్రభాతవార్త;**



దేవనకొండ గ్రామ పంచాయతీ నిధులతో చెరువు కట్ట దగ్గర రోడ్డుపై నీరు పారకుండా సైడ్ కాలువ ఏర్పాటు పనులకు ఎన్డీయే కూటమి నాయకులు ఆకుల వీరేష్, మలకన్న, ఉచ్చీరప్ప, బి.రామాంజనేయులు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవనకొండ చిన్న చెరువు దగ్గర వర్షాకాలంలో చెరువు నిండి నీరు రోడ్డుపైకి ఎక్కి పారడంతో రోడ్డు పాచి పట్టి అటువైపు వెళ్లే పాదాచారులకు, ప్రజలకు, వాహనదారులు ఇబ్బందులు పడేవారన్నారు. ఈ సమస్యను కూటమి నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు స్పందించి పంచాయతీ నిధుల ద్వారా సైడ్ కాలువ తీసి నీటిని వంకలో కలిసేవిధంగా కాలువ ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్డుపై నీరు పారకుండా సైడ్ కాలువ ఏర్పాటు చేస్తున్నందుకు ఆయా గ్రామాల ప్రజలు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సుభాన్, పి.రాజాసామెట్, రహిమాన్, వడ్డే గోవిందు, రాముడు, రాజు, ఈశ్వర్ పాల్గొన్నారు.

# పల్లెలో ఘనంగా శ్రీకృష్ణ దేవరాయల 516వ పట్టాభిషేక మహోత్సవం

**బనగానపల్లె, ఆగష్టు 7,ప్రభాతవార్త ః**



శ్రీకృష్ణదేవరాయల 516వ పట్టాభిషేక వార్షిక మహోత్సవ కార్యక్రమం బనగానపల్లె పట్టణంలో గురువారం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. మండల శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో మండల బలిజ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీకృష్ణ దేవరాయ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో బలిసంఘం నాయకులు సూర రామసుబ్బయ్య, ఉప్పు రాజశేఖర్, బండికారి వెంకటయ్య, కొట్టె రవి, నీలి రమేష్, నీలి శ్రీనివాసులు, కురాకుల రామసుబ్బారెడ్డి, గోవిందిన్నె శంకర్‌రెడ్డి,ప్రసాద్, చెంతనుడు, అంగడి కృష్ణ, రాముడు, విలేఖరి మధు, మద్దిలేటి స్వామి, మద్దయ్య, వెంకటసుబ్బయ్య, సాయిబాబా, రమేష్, అధిక సంఖ్యలో బలిజ సంఘీయులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**నందికొట్కూరు, ఆగష్టు 7,ప్రభాతవార్త:**

పట్టణంలో తొగటవీర క్షత్రియయ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ సేవా చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ జిల్లా అధ్యక్షులు కొప్పుల సత్యనారాయణ మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జాతీయ చేనేత దినోత్సవం సంధర్బంగా హ్యాండ్లూమ్ వస్త్రాలపై ఉన్న జిఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించడం అభినంధనీయమని సంఘగం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గం పరిశీలకులు దేవళ్ళ మురళీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం ఇవ్వడం చేనేతలందరు సి.ఎం.చంద్రబాబుకు ఋణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగట వీరక్షత్రియ సేవా సంఘం కొరముట్ల రవీంద్రబాబు,పాణ్యం వేణుగోపాల్, దేశెట్టి శ్రీనువాసులు, శీళ్ళ గోవర్ధనగిరి, జల్లు రామచంద్రుడు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాల ముగింపు వేడుకలు..

**- ఐసిడిఎస్ పిడి విజయ, తెదేపా సీనియర్ నాయకులు టి.ఇ.బలరాంగౌడ్, యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, వెంకటేశ్వరరెడ్డి హాజరు..**
**- గర్భవతులకు సీమంతాలు, బెస్ట్ బేబీలకు టెడ్డీబేర్‌లు, 7 నెలల పిల్లలకు అన్నప్రాసన..**



**వెల్దుర్తి, ఆగస్టు7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని లిమ్రాస్ ఫంక్షన్‌హాల్‌లో వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ లూక్ ఆధ్వర్యంలో వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీటీచర్లు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు, తల్లులతో తల్లిపాల వారోత్సవాలు ముగింపు వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ పిడి విజయ,తెదేపా సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, టి.ఇ.బలరాంగౌడ్, పుల్లగుమ్మి మురసాని వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి విజయ మాట్లాడుతూ మహిళ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవల గురించి వివరించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భవతులకు సీమంతాలు జరిపించారు. బెస్ట్ బేబీలకు టెడ్డీబేర్‌లు ఇచ్చారు. 7 నెలల పిల్లలకు అన్నప్రాసనను చేశారు.బెస్ట్ మథర్‌లకు బహుమతులను ఐసిడిఎస్ పిడి విజయ, ముఖ్యఅతిథులైన బలరాంగౌడ్, జ్ఞానేశ్వర్‌గౌడ్, మురసాని వెంకటేశ్వరరెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లూక్, సూపర్‌వైజర్లు శ్రీదేవి, పద్మావతి, సరస్వతి, సునీత, సుగుణమ్మ, బ్లాక్ కోఆర్డ్ నేటర్ సుజాత, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీటీచర్లు, హెల్పర్లు, ఎంఎస్.కెలు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి**



**మహానంది, ఆగష్టు 7, ప్రభాతవార్తః** మత్తుపదార్థాలకు అలవాటుపడి భవిష్యత్తునాశనం చేసుకోవద్దని మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురంలో ఏపీ మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు, యువతకు యాంటిడ్రగ్స్‌పై ఈగల్ టీమ్ అవగాహన సమావేశం నిర్వహించారు. గంజాయి విద్యార్థులకు అలవాటు చేసే తీరు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ప్రజలను విదా ్యర్థులే ముందుండి చైతన్య పరిచాలన్నారు. డ్రగ్స్ అలవాటుపడితే మనసు మన అధీనంలో ఉండదన్నారు. అలాంటి వారికి కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. గంజాయి అమ్మేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఒకే లక్ష్యం పెట్టుకొని చదవాలన్నారు. ఆ లక్ష్యం పెద్దగా ఉండాలన్నారు. ఈకార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, ఈగల్ టీమ్ కానిస్టేబుల్ మనోహార్ ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంకిరేణిపల్లెలో పశువైద్యాశిభిరము నిర్వహించారు



**పగిడ్యాల, ఆగస్టు 7, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం సంకిరేణిపల్లెలో గురవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్యాశిభిరముల నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రామాంజనేయ నాయక్ మాట్లాడుతూ పశువైద్యాశిబిరములో ముఖ్యంగా లింగనిర్ధారిత వీర్యం, సంతానోత్పత్తి గురించి వాటి ప్రాముఖ్యతను పశువుల యజమానులకు అవగాహన కల్గిస్తున్నామన్నారు. లింగ నిర్ధారిత వీర్యం వల్ల లేగదూడలు పుడుతాయనీ దీని వల్ల పశుసంవద పెరగడంతోపాటు పవువుల యజమానులకు లాభదాయకం చేకూరుతుందన్నారు. ఈ అవకాశాని ్న పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలనీ పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ రామాంజనేయ నాయక్ అన్నారు. పశువుల ఆరోగ్యాలను దృష్టిలోవుంచుకుని నిర్లక్ష్యం చేయకుండా టీకాలు తప్పనిసరిగా వేయించాలనీ పగిడ్యాల పవువైద్యాధిరారి డాక్టర్ నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వైద్యాశిభిరములో గర్భకోశ కు సంబందిత వ్యాదులు కలిగిన ఎదకు రాని 30 పశువులకు చికిత్స నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఎముకల పొడి అందజేశారు.పశుసంవర్ధక సహాయకురాలు వాణి, గోపాల మిత్ర ఉశేనయ్య పశువుల యజమానులు పాల్గొన్నారు.

## మహిమాన్వితుడు.. గంజహళ్ళి బడేసాహెబ్



**గోనెగండ్ల,ఆగస్టు,7, ప్రభాతవార్త :** కులమతాలకు అతీతంగా.. భక్తుల గుండెల్లో మహిమాన్వితుడుగా విరాజిలుతున్న గంజహళ్ళి బడేసాహెబ్‌స్వామి వారికి ప్రతి అమవాస్య రోజున ,ప్రతి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అమవాస్య ,గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఫాతేహలు నిర్వహించుకోని రాత్రి నిద్రా చేస్తే మంచిదని భక్తులు నమ్ముతరు. మహత్మ బడేసాహెబ్‌స్వామి చిన్న వయస్సు నుంచే నమ్మశక్యం కాని మహిమలు చూపించేవారని భక్తులు పెర్కొంటారు.బడేసాహెబ్‌స్వామి తాను ఉన్నచోటి ను ంచే ప్రముఖ్య పుణ్యక్షేత్రలను భక్తులకు చూపించే వారని ,ఎన్నో మహిమలు చుపించి భక్తులను మైమరింపిచేవారని దర్గా పీఠధిపతులు గ్రామా పెద్దలు తెలిపారు.ఇక్కడకి వచ్చే వేలది భక్తులకు ప్రతి గురువారం ఉచితంగా అన్నదానం కార్యక్రమం చెపడుతారు. అలాగే ప్రతి అమవాస్య రోజున భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నాట్లు దర్గా నిర్వహకులు తెలిపారు.

## విద్యార్థులకు చేనేత వస్త్రాలపై అవగాహన

**కర్నూలు విద్య, ఆగష్టు 7, ప్రభాతవార్త ః**



జాతీయ హ్యాండ్‌ల్లూమ్ దినోత ్సవం సందర ్భంగా కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో హోమ్ సైన్స్ విభాగం మరియు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థ ులకు చేనేత వస్త్రాలపై అవగాహన కల్పించాడానికి అవగాహన కార్యక్రమాని ్న ఘనంగా నిర్వహించారు. హోమ్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ ఆర్తీ చక్ర, చరిత్ర విభాగాధ్యక్షురాలు డాక్టర్ రాధ రమణి సమన్వకర్తలుగా వ్యవహారించారు. ఈకార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డా.కె వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లస్టర్ విశ్వవిద్యాలయ రిజిష్టర్ డాక్ట ర్ కట్టా వెంకటేశ్వర్లు విచ్చేసి హ్యాండ్‌లూం వస్త్రాల ప్రాధాన్యత స్వదేశీ వస్త్రాల యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. హోం సైన్స్ విద్యార్థినిలు హ్యాండ్‌లూం ఫ్యాషన్‌కు సంబంధించిన పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. చేనేత వస్త్రాలపై జాతీయస్థాయి క్విజ్ కార్యక్రమాన్ని కూడ ఏర్పాటు చేసినారు. విజేతలైన విద్యార్థినిలకు బహుమతి ప్రధానం చేశారు. భారత దేశపు సాంప్రదాయ వస్త్రాధారణకు సంబంధించిన అంశాలను తెలియజేస్తు ఘనంగా నిర్వహించబడిన ఈ కార్య క్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేనేతలకు న్యాయం జరగాలి

**- రాయలసీమ పద్మశాలి సేవ సంఘం**



**ఆదోని అర్బన్, ఆగస్టు 7,ప్రభాతవార్త :** చేనేతలకు న్యాయం జరగాలని రాయలసీమ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు చిలక నిత్యానంద, ప్రధాన కార్యదర్శి వగ్గావీరసేన, ఆదోని పద్మశాలి సేవ సంఘం ప్రెసిడెంట్ నీలి లక్ష్మన్న స్వామి, సెక్రటరీ జక్క వీరేష్,ఉపాధ్యక్షులు వగ్గా మల్లికార్జున, కార్యదర్శులు పోతు అశోక్, కాల్వ పవన్ కుమార్‌లు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని శ్రీ మంగళాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ముందుగా చేనేతలందరికి జాతీయ చేనేత శుభాకాంక్షు తెలియజేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన చేనేతలకు న్యాయం జరగడం లేదని వారికి కనీస అవసరాలు కూడా దక్కడం లేదన్నారు. ప్రధానిమోడీ నాయకత్వాన 11వ జాతీయ చేనేత దినోత్సవం గురువారం ఘనంగా జరగనుందని అయితే చేనేతల జీవితాలు అంత ఘనంగా నడుస్తున్నాయా అన్నది అతిపెద్ద ప్రశ్న అన్నారు. కేంద్ర, రాష్ట ్ర ప్రభుత్వాలు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతల కనీస కోర్కెలు నెరవేర్చాలని చేనేతన్నలు కోరారు.

## గాదిలింగేశ్వరస్వామికి ఘనంగా ముళ్ళాయి పూజ



**హాలహర్వి, ఆగస్టు07, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం గ్రామంలో గురువారం శ్రీ గాదిలింగేశ్వరస్వామి ముళ్లాయి పూజను ఘనంగా నిర్వహించారు. ముళ్లాయి పూజ సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి పూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపు నిర్వహించారు. మేకులు తొక్కుతూ నిప్పులు మింగుతూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ప్రతియేటా శ్రావణమాసంలో రెండో గురువారం శ్రీ గాదిలింగేశ్వరస్వామి వారి ముళ్లాయి పూజ నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ముళ్లాయిపూజ సందర్భంగా ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారి మల్లన్న, నీలాధర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ హౌస్ బిల్డింగ్‌లను డిసెంబర్‌కల్లా పూర్తిచేయించాలి

**- హౌసింగ్ డిఈఈ విజయ్‌బాబు**



**ఆళ్లగడ్డ, ఆగష్టు 7, ప్రభాతవార్త ః** స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ కింద మంజూరై పెండింగ్‌లో హౌస్ బిల్డింగ్‌లను డిసెంబరు కల్లా పూర్తి చేయించాలని ఆళ్లగడ్డ హౌసింగ్ డిఈ విజయ్‌బాబు తెలిపారు. గురువారం స్థానిక డిఈ కార్యాలయంలో ఆళ్లగడ్డ కానిస్టూషన్ పరిధిలోని ఏఈలు, వర్కు ఇన్‌స్పెక్టర్లు డేటా ఎంట్రీ అపరేటర్లతో మండల లెవెల్ సమావేశంనిర్వహించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ రివ్యూవ్ మీటింగ్ కలెక్టర్ రాజకుమారి గణియా ఇచ్చిన అదేశాల మేరకు టార్గెట్‌లు సకాలంలో పూర్తిచేయాలన్నారు. పిఎంఏవై అర్బన్ కాస్టూషన్ పరిధిలో 9507 ఇళ్లు మంజూరు కాక అందులో 5824 బిలి ్డంగ్‌లు పూర్తి అయ్యాయన్నారు. వివిధ దశలో మిగిలిన హౌస్ బిల్డింగ్‌లు పూర్తిచేయడానికి ప్రోత్సాహకంగా రూ.1.6 కోట్లు అదనపు నిధులు బెనిఫిషియర్‌లకు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో 124 మంది బిల్డింగ్‌లు పూర్తిచేశారని మిగిలిన వారితో బిల్డింగ్‌లను పూర్తిచేయించాలన్నారు. అలాగే పిఎంఏవై గ్రామీణ్‌కు 2964 బిల్డింగ్‌లు మంజూరు కాగ 800 పూర్తి అయ్యాయన్నారు. మిగిలిన వివిధ దశల్లో ఉన్న బిల్డింగ్‌లు పూర్తికావడానికి బెనిఫిషియర్‌కు రూ.5 వేల చొప్పున అడిషనల్ ఫైనాన్స్‌ర్ కింద నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్డింగ్‌లను డిసెంబర్ కల్లా పూర్తిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ ఏఈ చిన్నకొండయ్య, శిరివెళ్ళ ఏఈ యోగి, ఉయ్యలవాడ ఏఈ నరసింహారావు, దొర్నిపాడు ఏఈ బ్రహ్మయ్య, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు డేటా ఎంట్రీ అపరేటర్లు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**: ఎస్సై ఏపీ శ్రీనివాసులు**



**చిప్పగిరి, ఆగస్టు, 07, ప్రభాతవార్త :** రోడ్లపై వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పు అని చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం చిప్పగిరి గుంతకల్లు రహదారిపై వాహనాల తనిఖీ సిబ్బందితో కలిసి చేపట్టారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి, పరిమితికి మించి ద్విచక్ర వాహనాల్లో ప్రయాణం చేస్తే జరిమానా విధిస్తామని తెలిపారు. సందర్భంగా ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు వాహనదారులతో మాట్లాడుతూ, రోడ్లపై వాహనదారులు మద్యం సేవించ కుండా, త్రిబుల్ రేడింగ్ వెళ్లకుండా నిబంధనల మేరకు లైసెన్సు కలిగి, ఎలిమెంట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. రోడ్లపై అతివేగంతో వెళుతూ, నిబంధనలు అతిక్రమిస్తే అట్టదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై చర్యలపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై తో పాటు, హెడ్ కానిస్టేబుల్ ఖాదర్బాషా, షబ్బీర్, శంకర్, పాల్గొన్నారు.

## ఘనంగా తల్లి పాలు వారోత్సవాలు



**ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త :** ఘనంగా తల్లి పాలు వారోత్సవాలు ఎమ్మిగనూరు మండలములో పార్లపల్లె గ్రామంలో ఐసీడియస్ ప్రాజెక్ట్ పరిధిలో ఆగస్టు 1 వతేది నుంచి 7 వ తేదీ వరకు జరిగే తల్లి పాలు వారోత్సవాలలోభాగంగా మంగళవారం అంగన్వాడీ 3వ కేంద్రము నందు అంగన్వాడీ టీచర్స్ నాగేశ్వరమ్మ, వసుంధర, అనురాధ,మరియమ్మ,విజయలక్ష్మి, సౌమ్య పాల్గొని ఏర్పాటు చేసిన తల్లి పాలు వారోత్సవాలు గురుంచి తెలిపారు. ముఖ్య అతిథులు గా మెడికల్ ఆఫీసర్ డా. అపర్ణ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లి కాన్పు అయినా వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, బిడ్డకు ముర్రు మొదటి టీకా తో సమానం అని సూచించారు. తల్లి పాలలో ఉన్న పోషకాలు బిడ్డకు ఏ పాలలో దొరకవు అని, తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా రక్షణ లభిస్తుందని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రసవించిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించే విధానం గురించి అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. బిడ్డకు 6 నెలల వరకు కేవలము తల్లి పాలు మాత్రమే పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం, ఆశావర్కర్ ,ఎం ఎస్ కె ,తల్లులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు సరైన టీచర్లు లేకపోవడంతో అసహనం



**హొళగుంద, ఆగస్టు 07, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జెహళ్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ పాఠశాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనకి చేపట్టారు ఈ సందర్భంగా గురువారం అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ బిజెపి జిల్లా కిషన్ మోర్చా జనరల్ సెక్రటరీ చాకలి రామలింగ అధ్యక్షతన హోళగుంద మండలంలోని గజ్జెహళ్ళి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం పిల్లలకు భోజనం వడ్డించి, పిల్లలతో మాట్లాడారు. అలాగే పాఠశాల అంతా తనిఖీ చేసి టీచర్లతో మాట్లాడారు. టీచర్ల కొరతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తదనంతరం స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీ చేశారు. రోగుల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా అనారోగ్యంతో వచ్చే వారి బాగోగులు చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉసేనప్ప యాదవ్, రాష్ట్ర ఎస్సీ కార్యవర్గ సభ్యులు యువరాజు, ఆలూరు మండల అధ్యక్షుడు బసవరాజు, హోళగుంద మండలం ప్రధాన కార్యదర్శి మహేష్ , గొర్రెల శేఖర్, కొత్తింటి భీమేష్, వడ్డే గాదిలింగ, బోయ రమేష్, ఎల్లప్ప, జగన్నాథ ఆచారి, రంగస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుంది

**: బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి. భాస్కర్ నాయుడు.**



**ఆలూరు రూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త :** పులివెందులలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడిని ఖండిస్తూ ఆలూరు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ వైయస్సార్ సిపి నాయకులు పై టిడిపి వారు చేసిన దాడిని ఖండిస్తున్నాం పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ఓడిపోతారని భయంతో మా నాయకుడి మీద దాడి చేస్తున్నారు ప్రజలకు ఏం చేయాలి రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలని ఆలోచన పక్కన పెట్టి రాష్ట్రంలో రెడ్బుక్ పాలన నడుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ మూల్యం చెల్లించుట తప్పదని ఆయన అన్నారు

## అదనపు పోలింగ్ కేంద్రాలపై అభిప్రాయం తెలుపండి..



**కర్నూలు, ఆగస్టు 07, ప్రభాతవార్త :** రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆర్వో సూచన నగరపాలక సంస్థ; 07082025 గురువారం కర్నూలు నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద అదనంగా మరో 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలను తెలుపాలని రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనార్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచనలిస్తే పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. ఓటర్ల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ పై మండిపడ్డ వైఎస్ఆర్సిపి నాయకులు



**నంద్యాల, ఆగష్టు 7, ప్రభాతవార్త ః** డబ్బుతో పదవి కొన్నంత సులవు కాదుసేవ చేయడం అంటేశిల్ప కుటుంబంపై విమర్శలు తగవు చేతనైతే మీరు సేవా కార్యక్రమాలు చేయండి హర్షిస్తాం. వైఎస్ఆర్సిపి నేతలు శిల్ప కుటుంబం రెండు దశాబ్దాల కాలం నుండి నంద్యాల ప్రజలకు శిల్పా సేవా సమితి ద్వారా అనేక రకాల సేవా కార్యక్రమాలను ఎటువంటి నిర్వహిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ సుపరిచితమే. ఈ మేరకు గురువారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు శిల్పా కుటుంబ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై అనవసరపు వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో వాక్యలను తీవ్రంగా ఖండిస్తూ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ శశికళ రెడ్డి వైసీపీ నాయకుడు పార్థుడు పాల్గొన్నారు...ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కారు రవికుమార్, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు శివయ్య మాట్లాడుతూ... నంద్యాలలో గత రెండు దశాబ్దాల కాలం నుండి శిల్ప సేవా సమితి ద్వారా శిల్పాసహకార్, శిల్ప మహిళా సహకార బ్యాంక్, నంది రైతు సమాఖ్య, శిల్పా మినరల్ వాటర్ ఇలా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అయితే నేడు మార్కెట్ విలువలకు అనుగుణంగా నిబంధన మేరకు ఆ షాపింగ్ కాంప్లెక్స్ లకు బాడుగలను చెల్లిస్తున్న కూడా టిడిపి నేతలు రాజకీయ కక్షతో, దురుద్దేశంతో అగ్ర నాయకుల వద్ద వారి పబ్బం గడపడానికి వారి రేటింగ్లను పెంచుకోవడానికి అనవసర వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ చౌకబారు వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శిల్పా సేవా సమితి ద్వారా ఎటువంటి లాభా పేక్ష లేకుండా సేవలను నిర్వహిస్తున్నారని అటువంటి వారిపై అనవసరపు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. చేతనైతే ఎవరైతే విమర్శలు చేశారో వారు కూడా సేవా కార్యక్రమాలను చేపట్టాలని అటువంటి వారిని తాము రాజకీయాలకతీతంగా హర్షిస్తామని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీరమేష్‌యాదవ్‌పై దాడులు ధుర్మార్గం



**ఆస్పరి, ఆగష్టు 7, ప్రభాతవార్త :** పులివెందుల జడ్పీటిసి ఉప ఎన్నికలలో చురుకుగా పని చేసే వైకాపా ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, వేముల రాములుపై టిడిపి నాయకులు దాడులు చేయడం ధుర్మార్గమైన చర్య అని వైయస్సార్సీపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసు మహానంది, యూత్ విభాగం జిల్లా కార్యదర్శి మసాల ప్రకాష్ విమర్శించారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలోని గాంధీ పార్కులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు పులివెందుల జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డి ఆకాల మరణంతో ఆగష్టు 12న ఉప ఎన్నికలు జరుగుతున్న సంధర్భంగా రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని నముక్మకున్న కూటమి ప్రభుత్వం పులివెందుల ఉప ఎన్నికల విషయంలో ఆదే దారిని ఎంచుకుందన్నారు. వైసిపి పార్టీకి చెందిన కీలక నాయకులను పోలీసులు అరెస్టు చేసి బైండోవర్ కేసులు పెడుతూ ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, వేముల రాములుపై టిడిపి గుండాలు రాడ్లు,కర్రలతో దాడి చేయడమే కాకుండా ఆయన అనుచరుల కార్లను ధ్వంసం చేశారని వారు ఆరోపించారు. ఉప ఎన్నికలలో ప్రజలే టిడిపికి బుద్ది చెబుతారని వారు హెచ్చరించారు. మాజీ సొసైటి చైర్మన్ దుమ్మ నరసింహులు, తెవుల ప్రకాష్‌యాదవ్, పూల శివయ్య, తోగలగల్ల లక్ష్మన్న, హాలిగిరి అంజనయ్య పాల్గొన్నారు.

## తుగ్గలి వైద్యాధికారిగా డాక్టర్.కిరణ్



**తుగ్గలి, ఆగష్టు 7, ప్రభాతవార్త:** తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జ్ వైద్యాధికారిగా డాక్టర్.కిరణ్ గురువారం పదవి భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్.ప్రవీణ్‌కుమార్ ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్ళడంతో కౌతాళంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డా.కిరణ్‌కు ఇన్‌చార్జ్ భాధ్యతలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లోనే పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వైద్య సేవలు అంధించేందుకు కృషిచేస్తామన్నారు. పిహెచ్‌ఎస్ సరస్వతి, సూపర్‌వైజర్ నాగమ్మ, స్టాఫ్‌నర్స్ రామలక్ష్మి, ఫార్మాసిస్ట్ రమేష్,ల్యాబ్ టెక్నిషియన్ మౌలాలి, సిబ్బంది రాజు,రాజేశ్వరి, రాంబాబు పాల్గొన్నారు.

## 9న కేసులలో సీజ్ అయిన వాహానాలు వేలం



**నందికొట్కూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త :** ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన 8 వాహానాలను ఈ నెల 9వ తేదీన స్టేషన్ ఆవరణంలో బహిరంగ వేలం వేయబడుతుందని ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కర్నూలు ఎక్సైజ్ డిప్యూటి కమీషన్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ సూచనల మేరకు నంద్యాల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో 9న ఉదయం 10 గంటలకు వేలం స్తానిక ఎక్సైజ్ స్టేషన్ వద్ద వేలం వేయబడుతుందని వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన వారు ప్రభుత్వ నిభంధనల మేరకు దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొన వచ్చునని సి.ఐ.తెలిపారు.

## నులిపురుగుల నివారణపై విద్యార్థులకు అవగాహన



**వెల్దుర్తి, ఆగస్టు7, ప్రభాతవార్త :** మండలంలోని మల్లెపల్లి గ్రామంలో గురువారం సంచారచికిత్స కార్యక్రమాన్ని జిల్లానోడల్ అధికారి డాక్టర్.రఘు ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు ఆయన నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. ఈనెల12వ తేదిన జరగబోయే నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస ్టర్‌ను విడుదల చేశారు.ఆ రోజున భోజనం తర్వాత విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు.వాటిని నమిలి చప్పరించి మింగాలని సూచించారు.దీంతో రక్తహీనతను తగ్గించవచ్చన్నారు.విద్యారులు భోజనంకు ముందు, తర్వాత, కాలకృత్యాలు తీర్చుకున్నాక చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. వైద్యులు డాక్టర్.శ్రీవాణి, ఉపాధ్యాయులు రవికిరణ్, సామాజిక ఆరోగ్య అధికారి గంగవతి, ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, ఆశాకార్యకర్తలు, ప్రొజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక ఉత్సవ వేడుకలు



**ఆళ్లగడ్డ, ఆగష్టు 7, ప్రభాతవార్త ః** రాయలసీమలో ప్రజలు వీధుల్లో రత్నాలను రాసులుగా పోసి అమ్మినారు అంతటి ఘన చరిత్ర కలిగిన చక్రవర్తి, దేశ బాషలందు తెలుగులెస ్స అని నినదించిన మహారాజు, దక్షిణభారత దేశ మొత్తాన్ని ఏకచక్రాధిపత్యంగా పరిపాలన చేసిన హంపి విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాలు, క్రీ.శే.ఆగష్టు 7, 1509వ సంవత ్సరం శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకం పురస్కరించుకొని గురువారం ఆళ్లగడ్డ నియోజకవర్గ బలిజ సంఘం గౌరవాధ్యక్షులు డా.ఎంవి ప్రసాద్, అధ్యక్షులు నల్లగట్ల బాలుడు, ఆర్జీగారి నరసింహులు ఆధ్వర్యంలో బలిజ సంఘీయులందరు గవర్నమెంటు కళాశాల ఎదురుగా శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి నాలుగు రోడ్ల సర్కిల్‌లో మనవహారంగా నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు రాందాసు, ఆకుల చిన్నవెంకటసుబ్బయ్య, మైలేరి మల్లయ్య, సిద్ధి నారాయణ, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, గుత్తి నరసింహుడు, కొల్లం పుల్లయ్య, జింక వెంకటస్వామి, వెంకటసుబ్బయ్య, వీరయ్య, ఆంజనేయులు, మద్దిలేటి, పార్ష నరసయ్య, ఉల్లి సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, శ్రీరాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**- డిప్యూటీ డీఎంహెచ్ఓ రఘురామిరెడ్డి**



**హాలహర్వి, ఆగస్టు07, ప్రభాతవార ;** ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ రఘురామిరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రమైన హాలహర్విలోని పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రికార్డులు, మందులు నిల్వ, సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులు అందుబాటులో ఉండి వైద్యసేవలు సకాలంలో అందించాలని ఆదేశించారు. ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు గ్రామాల్లో పర్యటించి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యాధికారి మసూద్‌వలి, సూపర్‌వైజర్ అబ్రహం, ఏఎన్ఎంలు ఉన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విజయవంతం చేయండి

**వెల్దుర్తి, ఆగస్టు7, ప్రభాతవార్త :** మండలంలోని రామళ్లకోటలో ఈ నెల 16 నుంచి 19వ తేది వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు మురళీక్రిష్ణ,రామాంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం వారు వెల్దుర్తి ఎస్సై అశోక్‌ను వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు.అదేవిధంగా ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వానపత్రికలను ఎస్సై చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.మండల ప్రజలంతా ఈ మహా పుణ్యకార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# మార్గదర్శులను, బంగారు కుటుంబాలకు మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

: నీడ్ అసెస్మెంట్ సర్వే వేగవంతం చేయాలి
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ఆగస్టు 7 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో ఆగస్టు 15లోగా మార్గదర్శులను, బంగారు కుటుంబాలకు మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర సచివాలయం నుండి స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్, ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు, కేబినెట్ ఆమోదం పొందిన ప్రాజెక్టులకు భూ కేటాయింపులు, జిల్లా స్థాయి లాజిస్టిక్స్ ప్లానింగ్, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ప్రాజెక్టులు, అన్నదాత సుఖీభవ పథకానికి ఎన్పీసిఐ యాక్టివేషన్, యూరియా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.నంద్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఇప్పటి వరకూ స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ లో భాగంగా నమోదైన బంగారు కుటుంబాలకు త్వరితగతిన మార్గదర్శులను గుర్తించి మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న నీడ్ అసెస్మెంట్ సర్వేను వేగవంతం చేసి నిర్ణీతకాల పరిమితిలోగా పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగాహనను పెంచి సానుకూల ప్రజా దృక్పథం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు అవసరమైన ప్రాంతాల్లో వినియోగించాలని, యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలని, అనవసరంగా యూరియా వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై కూడా రైతులలో అవగాహన కలిగించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు.ఈ వీసీలో వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ డి.రాము నాయక్, సిపిఓ వేణుగోపాల్, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ లలితా, అదనపు మున్సిపల్ కమీషనర్ దాసు, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల గుంపులతో వణికి పోతున్న.. ప్రజలు

- కర్రలు పట్టుకొని తిరగాల్సిన పరిస్థితి -చిన్నారులను స్కూళ్ళకు పంపని పరిస్థితి



**నందికొట్కూరు,ఆగష్టు 7,ప్రభాతవార్త:** పట్టణంలో విచ్చల విడిగా కుక్కలు గుంపులు గుంపులుగా వీధులలోని రహదారులలో ప్రజలపై దాడులు చేస్తుండడంతో వణికి పోతున్నారు. చేతిలో కర్రలేకుండా బయటికి వెళ్ళలేని పరిస్థితులు నెలకొన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. గురువారం హౌసింగ్ బోర్డు కాలనీలో ఓ వ్యక్తిని చుట్టుముట్టి అతనిని కదలనీయకుండా దాదాపు 20 నిమిషాలు నిలబెట్టడంతో అతను వణికిపోతు కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు కర్రలతో రావడంతో పెద్ద ప్రమాదం తప్పింధి. తల్లిదండ్రులు తమ చిన్నారులను స్కూళ్ళకు పంపేందుకు భయపడిపోతున్నారు. సాయిబాబ పేటలో నిత్యం భహిరంగా మాంసం దుకాణాలు వెలసి వారు అక్కడనే చెత్త చెదారం వేయడంతో వాటి కొరకు కుక్కలు పదుల సంఖ్యలో అక్కడే తిష్ట వేసుకొని నడిచివెళ్ళే వారిపైనే కాకుండా ధ్విచక్రవాహనాలపై వెళ్ళేవరిపై సైతం దాడులు చేయడంతో ప్రమాదాలు జరిగి ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రధానంగా హౌసింగ్బోర్డు, సాయిబాబపేట, పగిడ్యాలరోడ్డు, శివశంకర్ టాకీసు అల్లూరు రోడ్డు నందు అధికంగా ఉన్నాయి. సెంటర్లలో ఇందులో పిచ్చికుక్కలు కూడ అక్కడక్కడ చేరడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారు. దీనిపై ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో ప్రజలు ఫిర్యాదు చేసిన నిభంధనలు అడ్డువస్తున్నాయని ఏమి చేయాలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతామని చెబుతున్నారే కాని ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవలే ప్రజలు కొంత మంది నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్యను కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై ఆయన స్పంధిస్తూ మున్సిపల్ అధికారులను తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఇక ప్రజలు కర్రలు పట్టుకొని తిరిగే పరిస్థితులు తప్పేలా లేదని కాలనీ వాసులు అధికారుల వద్ద మొరపెట్టుకుంటున్నారు.

# కర్నూలు జిల్లా బిజెపి కార్యదర్శిగా సద్దల మధు కిషోర్..



**కర్నూలు ఆగస్టు 7 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా బిజెపి కార్యదర్శిగా నియమించిన.. బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు రామకృష్ణకు కృతజ్ఞులు తెలియజేస్తూ..నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బిజెపి పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. కర్నూలు జిల్లా పార్టీ అధ్యక్షులు రామకృష్ణకు గౌరవప్రదంగా సన్మానించడం జరిగిందని.. కర్నూల్ బిజెపి కార్యదర్శి సదర మధు కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ యార్డుకు పండగ సెలవు




**కర్నూలు అర్బన్ ఆగస్టు 7 ప్రభాతవార్త :** కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పండుగ సందర్భంగా కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కి సెలవు ఉన్నందున రైతు సోదరులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు తీసుకురావద్దని మార్కెట్ యార్డ్ సెక్రెటరీ ఆర్ జయలక్ష్మి తెలిపారు. పండుగను పురస్కరించుకొని అందరికీ తమ ఇంట వరాలు పండాలని రైతులకి ప్రజలకి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం యధావిధిగా క్రయ విక్రయాలు జరుపబడునని కావున రైతు సోదరులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు తీసుకు రాగలరని రైతు సోదరులు ఈ విషయాన్ని గమనించవలసిందిగా తెలిపారు.

# ఉయ్యలవాడ మండల నూతన ఎస్ఐగా రామిరెడ్డి



**ఆళ్లగడ్డ, ఆగష్టు 7, ప్రభాతవార్తః** ఉయ్యలవాడ మండల పోలీస్స్టేషన్ కు నూతన ఎస్ఐగా రామిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఆయన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ భార్గవ్రాం దంపతులను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీమఠంలో రెడ్డి సోదరులు ప్రత్యేక పూజలు



**మంత్రాలయం, ఆగష్టు07, ప్రభాతవార ;** టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి వేర్వేరు సమయాల్లో మంత్రాలయానికి చేరుకున్నారు. వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పుష్కరిణిని పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామివారితో కలిసి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పరిశీలించారు. తెపోత్సవంలో పర్యటించారు. వీరికి శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తిస్వామి, వ్యాసరాజ్ స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

# నీటిగుంతలో పడి వ్యక్తి మృతి



**కొలిమిగుండ్ల, ఆగష్టు 7, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల పరిధిలోని జమ్ముల మడుగు జంక్షన్ సమీపంలో గల విజయసాయి లారీ గ్యారేజి పక్కన బండల ఫ్యాక్టరీ వద్ద మోటార్ వద్దకు కర్నూలు జిల్లా కల్లూరు మండలానికి చెందిన పింజరి చాంద్ బాషా (26) అనే వ్యక్తి నీళ్ల పట్టుకోవడానికి మోటార్ వద్దకు వెళ్లి పక్కనున్న నీటి గుంతలో బోర్లపడి చనిపోయినట్లు మృతుడి తండ్రి పింజరి పీర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు.

# ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చాలి

: ఆత్మకూరు అర్బన్ సిఐ రాము
: అంగరంగ వైభవంగా కళాశాల ఫ్రేషర్స్డే కార్యక్రమం



**ఆత్మకూరు,ఆగష్టు07,ప్రభాతవార్త:** ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ చదువులతో పోటీ పడి ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చే విదంగా విద్యార్థినీ, విద్యార్థులు ముందుకు రావాలని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, టిడిపి పట్టణ అధ్యక్షులు జెట్టి వేణుగోపాల్, ఆత్మకూరు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్, కళాశాల ప్రిన్సిపల్ సుంకన్నలు అన్నారు. గురువారం పట్టణంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపంలో ఫ్రేషసర్స్డే కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. ముందుగా విద్యార్థినీ, విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో ఎంతగానో అలరింప చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధులు మాట్లాడుతూ కష్టపడి చదివితే ఎన్నో విజయాలు సాధించవచ్చని అన్నారు. పేదరికంలో నలుగుతున్న కుటుంబాలకు చదువుతోనే ఉన్నత శిఖరాలు చేరవచ్చని కొనియడారు. తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లల భవిష్యత్ బాగుపడాలనే ఆశయంతో చదువులు చదివిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఆశయాలను నేరవేర్చే విదంగా విద్యార్థినీ, విద్యార్థులు నేటి యువతరానికి బాటలుగా నిలవాలని వివరించారు. అర్బన్ సిఐ రాము మాట్లాడుతూ చదువుతూ పోటీ పరీక్షలకు పోటీపడే విద్యార్థులకు కావాల్సిన క్లాసులు, కోచింగ్ ఇచ్చే విదంగా ముందుటానని అన్నారు. పోటీ పరీక్షల ఫలితాలలో విజయం సాధించే ప్రతి విద్యార్థినీకి నా సహాయ సహకరాలు అందిస్తానని తెలియజేశారు. ముఖ్యంగా కళాశాలలో గురువులను గౌరవించిన్నప్పుడే క్రమశిక్షణతో చదువు వస్తుందని గుర్తు చేశారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలను విద్యా పాఠ్యపుస్తకాలలో ఉన్నాయని వాటిని క్రమశిక్షణతో చదువుకుంటే రాబోయో భవిష్యత్లో విద్యార్థులు తమ ఉన్నత శిఖరాలను చేరుకుంటారని వివరించారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు 2025 - 2026 చివరి అవకాశం...**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి చివరి అవకాశం త్వరలోనే ముగుస్తుందని కళాశాల ప్రిన్సిపల్ సుంకన్న తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆహ్వానం చేపట్టడంతో వివిద సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి పరిచయ కార్యక్రమం విజయవంతంగా చేయడం జరిగిందన్నారు. ముఖ్య అతిధులకు కళాశాల తరపున విద్యార్థులు, అద్యాపకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకురాలు వేమసుజాత, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నబిడ్డ లేదని ఆశలు వదిలిన.. తల్లిదండ్రులకు ఊరట

: 10 సంవత్సరాల క్రితం తప్పిపోయిన కేసు నమోదు
: కర్నాటక రాష్ట్రంలో చిలుక్బల్లాపూర్ జిల్లా నగిరిలో జీవనం కొనసాగిస్తున్న బిడ్డను తల్లిదండ్రులకు అప్పగింత
: ఆత్మకూరు అర్బన్ సిఐ రాముకు తల్లిదండ్రులు, ప్రజలు అభినందనలు



**ఆత్మకూరు,ఆగష్టు07,ప్రభాతవార్త:** ప్రతి తల్లి తమ బిడ్డ కోసం నవమాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చి చేతికి వచ్చే సమయంలో తప్పిపోయిన బిడ్డ కోసం ఆశలు వదులుకున్న తల్లిదండ్రులు ఆచూకి దొరకదు అంటూ ఆశలు ఆవిరి అయిపోయి తిరిగని ఊరంటూ లేదు. ఆ బాలిక ఆచూకి కోసం తల్లిదండ్రులు పడిన తపన అంతా ఇంతా కాదు. స్థానిక పోలీసు స్టేషన్లో 10 సంవత్సరాల క్రితం బాలిక తప్పిపోయిందనే కేసు నమోదైన విషయం తెలుసుకున్న ఆత్మకూరు అర్బన్ సిఐ రాము ఆ కేసును మళ్లీ ప్రారంబించి ఆ బిడ్డ ఆచూకిని కనుగొని గురువారం సిఐ ఆధ్వర్యంలో తప్పిపోయిన బిడ్డను తల్లిదండ్రులకు అప్పగించడంతో ప్రజలు తల్లిదండ్రులు ఆత్మకూరు పోలీసులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా అర్బన్ సిఐ రాము మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణ ఆదేశాల మేరకు జిల్లాలో తప్పిపోయిన వారిని కనిపెట్టేందుకు ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించడం జరిగిందన్నారు. పోలీసు బృందాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా తప్పిపోయిన బాలికలను గుర్తించడం, రక్షించడం కుటుంబాలతో కలపడం కొరకు ఈ ఆపరేషన్ ట్రేస్ అనే కార్యక్రమం నంద్యాల జిల్లా పోలీసులు కొనసాగిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో నాలుగు సబ్ డివిజన్లలో డిఎస్పీల ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ ట్రెస్ కేసులను కనుకొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారన్నారు. 2015 సంవత్సరంలో పట్టణానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరంలో తక్కువ మార్కులు వచ్చాయని తల్లిదండ్రులు మందలించడతో ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆ బిడ్డ ఆచూకి కనిపించకపోవడంతో వెంటనే ఆత్మకూరు పోలీసు స్టేషన్లో క్రైమ్ నెంబరు 76-2015 సంవత్సరంలో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తులో భాగంగా గాలింపు చర్యలు చేపట్టగా ఆచూకి లబించకపోవడంతో కేసును మూసి వేయడం జరిగిందన్నారు. మళ్లీ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కేసును ప్రారంభించి దర్యాప్తులో భాగంగా ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు ఆచూకి కోసం ముమ్మరంగా పోలీసు బలగాలు తిరగడంతో ఎట్టకేలకు ఆ బిడ్డ ఆచూకి దొరికింది. కర్నాటక రాష్ట్రంలోని చిక్బల్లాపూర్ జిల్లాలో నగరిగిరి ప్రాంతంలో ఓం శాంతి ఓం ఆశ్రమంలో తప్పిపోయిన బాలిక ఆచూకిని కనుకున్నట్లు తెలిపారు. ఆత్మకూరు పోలీసు స్టేషన్కు తీసుకోని వచ్చి తహశీల్దార్ సమక్షంలో ఆ అమ్మాయిని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని వివరించారు. పై కేసును అతి తక్కువ సమయంలో బాధ్యతలు స్వీకరించిన అర్బన్ సిఐ రాము ప్రత్యేక శ్రద్ద వహించి బిడ్డలేదని ఆశలు వదులుకున్న తల్లిదండ్రులకు తమ బిడ్డ అప్పగించడంతో జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ అభినందించడం జరిగిందన్నారు. సర్కిల్ పరిధిలో తప్పిపోయిన పిల్లలను తమ తల్లిదండ్రులకు చేరవేయడంతో సిఐ రాము ప్రత్యేక శ్రద్ద తీసుకుంటూ ఎంత దూరంలో ఉన్న కన్నబిడ్డలను దగ్గరకు చేర్చి ప్రజల మనన్నలు తల్లిదండ్రుల అభినందనలు పొందుతూ ఆత్మకూరు పోలీసులకే ప్రత్యేక గౌరవం తీసుకోని రావడంపై పలువురు పట్టణ ప్రజలు సిఐ రాముకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోడుమూరులో ఊసే లేని.. బంగారు కుటుంబాల దత్తత.. జాడ..!

- అధికారుల లోపంతోనే.. సాగని పి4
- నమోదు కానీ మార్గదర్శుల జాబితా
- కూటమి ప్రభుత్వ ఆశయం ఫలించేనా ..!?
- ప్రభుత్వ కార్యక్రమాలకు పిలుపివ్వని అధికారుల వైఖరిపై మండిపాడు

**రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 19వ తేది నుంచి అమలవుతున్న బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమాల జాడ కోడుమూరు మండలంలో ఇంత వరకు వాటి ఊస్సే కానరావడం లేదని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 పథకంను విజయవంతం చేయాలనే లక్ష్య సాధనల్లో ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. ఆ దిశగా అడుగులేస్తున్న పి4 పథకంల్లో కూటమి పార్టీలకు సంబంబంధించిన మంత్రులు,ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ జనంలోకి దూసుకుపోవాలని కూటమి ప్రభుత్వం దిశాదశ నిర్దేశాలతో ముందుకు కదిలిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 19వ తేది నుంచే రాష్ట్రంలోని అన్ని మండల స్థాయిలో బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. అయితే కోడుమూరు మండలంలో మాత్రం ఇంత వరకు పి4 పథకం అమలుపై ఎక్కడా కూడా వాటి ప్రస్తావన మచ్చుకైనా కానరావడం లేదని సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఇంత వరకు మండలంలో ఎంత మందిని మార్గదర్శులను ఎంపిక చేశారు ..? అలాగే ఎంత మందిని బంగారు కుటుంబాలను ఎంపిక చేశారన్న విషయాలను అధికారులు వెల్లడించలేక పోవడం గమనార్హం.**

**కోడుమూరు,ఆగష్టు 7, ప్రభాతవార్త ః** ప్రభుత్వ ఆశయంపై అంతటా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. దారిద్రజీవితాలను గడిపే పేద కుటుంబాలను వెలుగులోకి తెచ్చి వారు కన్న బంగారు కలలను సాకారం చేసేందుకు పూనుకున్న కూటమి పాలనకు అందరూ ఏకీభవిస్తున్నారు. వీటిపై ప్రభుత్వంతో పాటు ధనిక కటుంబాల ప్రజలను చైతన్యం చేసి వారిని పేద కుటుంబాలకు సహాయం అందించేలా వారిని తెరపైకి తీసుకురావడానికి చైతన్యం వంతులను చేసేందుకు అధికార యంత్రాంగం అంతా నిమగ్నమైంది. ఈ ప్రయతంలో అధికారులు పాత్ర ఎంతో కీలకమైంది. బంగారు కుటుంబాల ఎంపికతో పాటు,పి4కు చేయూత అందించే మార్గదర్శుల ఎంపిక చేయాల్సి ఉంది. ఈ పథకం కింద తమను ఎంపిక చేస్తే కూటమి పాలన పుణ్యమా అని తమ జీవితాలు మెరుగు పడతాయని పేద కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 19వ తేది నుంచే రాష్ట్రంలోని అన్ని మండల స్థాయిలో బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్దం చేస్తోంది. అయితే కోడుమూరు మండలంలో మాత్రం ఇంత వరకు పి4 పథకం అమలుపై ఎక్కడా కూడా వాటి ప్రస్తావన మచ్చుకైనా కానరావడం లేదని సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఇంత వరకు మండలంలో ఎంత మందిని మార్గదర్శులను ఎంపిక చేశారు ..? అలాగే ఎంత మందిని బంగారు కుటుంబాలను ఎంపిక చేశారన్న విషయాలను అధికారులు వెల్లడించలేక పోవడం గమనార్హం. ఇది ఇలా ఉంటే బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు ఆ దిశగా మార్గదర్శులను ఎంపిక చేసేందుకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలకు కూడా ఇక్కడి మండల స్థాయి అధికారి కేవలం నాలుగోడల మధ్యే నిర్వహించి చేతులు దులుపుకున్నారన్న విమర్శలు కూడా రెకెతిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అమలు పర్చే పథకాల అమలుపై ఇక్కడి అధికారులు కూటమి పార్టీల నాయకులను బాగస్వామ్యం చేసుకోవడం లేదని ఆ పార్టీ నాయకులు అధికారుల తీరుపై ప్రశ్నించిన పరిస్థితులు తెలెత్తడం శోచనీయం. ఇలాంటి అధికారుల వైపల్యాల మూలంగా కోడుమూరు మండలంలో పి4 కార్యక్రమం నీరు గారే పరిస్థితులు కనిపిస్తున్నాయన్న ఆరోపణలు కూడా వినవస్తున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలకు కూటమి శ్రేణులకు పిలుపివ్వడం లేదని మండిపాడు ః కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న కార్యక్రమాలకు కోడుమూరులో ఉన్న అధికారులు కూటమి శ్రేణులకు పిలుపివ్వడం లేదని మండిపడుతున్నారు. అంతే గాక అంతటా కూటమి ప్రభుత్వ పాలన సాగుతున్నా ... ఇక్కడ మాత్రం ఆ పాలన సాగడం లేదని, ఇంకా కోడుమూరులో వైసీపీ శ్రేణులదే పైచేయిగా సాగుతుందన్న విషయంపై ఆవేదన చెందడం కొసమెరుపు. అందుకే ఇక్కడి అధికారులు అనుసరిస్తున్న వైఖరిపై కూటమి ప్రజా ప్రతినిధులు గుర్తించాల్సిన అవసరం ఎంతైన ఉందని శ్రేణులు ఆశిస్తున్నారు.

# చేనేతల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

: ఎంపీ బస్తిపాటి నాగరాజు.



**కర్నూలు ఆగస్టు 7 ప్రభాతవార్త ప్రతినిధి :** చేనేతల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఆయన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన ద్వారా నేతన్నలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి నెలకు 200 యూనిట్లు , మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందించనుందన్నారు.అలాగే చేనేత వస్త్రాల పై కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న 5శాతం జీఎస్టీ ని రాష్ట్ర ప్రభుత్వమే భరించడం తో పాటు, కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ కింద ఏడాదికి రూ.5 కోట్లు చొప్పున విడుదల చేయనుందన్నారు.నేతన్నల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్న పథకాల ద్వారా కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కర్నూలు ఎంపీ నాగరాజు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయితీల అభివృద్ది శూన్యం




**పత్తికొండ,ఆగష్టు 7,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయితీల అభివృద్ది శూన్యం. పట్టణంలో 15వ ఆర్థిక ప్రణాళిక నిధులు వదలకుండా నిర్లక్ష్యంగా వ్యవహారించడంతో అభివృద్ధి పనులు జరగడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు తమ సొంత ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం వాడుకుంటున్నదని, దీంతో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసిన వారికి బిల్లులు ఇవ్వకుండా పెండింగ్ పెట్టి ఇష్టానుసారంగా వ్యవహారిస్తూన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మాత్రం పొడిఎత్త-తడిచెత్తతో సంపద సృష్టిస్తామని కేవలం మూడవ శనివారం మాత్రం అధికారులతో ప్రాధాన వీధులలో శుభ్రత చేపట్టి తూతూ మంత్రంగా అధికారులు పోతున్నారని చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పొడిచెత్త తడిచెత్తను సంపద సృష్టించి గ్రామాలు, పట్టణాలు అభివృద్దే లక్ష్యంగా చేయాలని చెబుతున్నా అధికారులు దీనిపై పెద్దగా ఆసక్తి చూపడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ఆందోళన

- పెళ్లి చేసుకుంటానని మోసగించాడు - ప్రియురాలి ఆవేదన



**దేవనకొండ, ఆగష్టు07, ప్రభాతవార్త;** మండలంలోని పి.కోటకొండ గ్రామంలో ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ఆందోళన నిర్వహించిన ఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, ప్రియురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవనకొండ మండలం పాలకుర్తి గ్రామానికి చెందిన ఓ దళిత యువతి పి.కోటకొండ గ్రామంలో అదే సామాజికవర్గానికి చెందిన క్రిష్ణగిరి మండలం పోతుగల్లు సచివాలయ ఉద్యోగి రాజు అనే యువకుడు గత కొన్నేళ్ల ప్రేమ వ్యవహారం కొనసాగించారు. అయితే యువతి కుటుంబ సభ్యులు పెళ్లి చేసుకోమని అడిగితే ప్రియురాలికి సంక్రమించే ఆస్తిని రాసి ఇస్తే పెళ్లి చేసుకుంటామని ఆ గ్రామపెద్దల ద్వారా తెలిపారు. అయితే యువతి తండ్రి డయాలసిస్ వ్యాధితో అనారోగ్యానికి గురి అయినట్లు, ఉన్న ఆస్తి మీ పేరు మీద రాస్తే మా తల్లిదండ్రులను ఎవరు చూసుకుంటారని ప్రియుడి కుటుంబ సభ్యులతో ప్రియురాలు వాపోయింది. బుధవారం తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామం నుంచి పెళ్లి చూపులకు ఆ యువకుడు ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న యువతి కుటుంబ సభ్యులతో వెళ్లి తనను ప్రేమించి మరొకరితో వివాహం చేసుకుంటావా అని వాగ్వాదానికి దిగింది. ఇరువురు కుటుంబ మధ్య ఘర్షణ జరిగింది. అయితే రాత్రికి రాత్రి ఆ యువకుడి కుటుంబ సభ్యులు ఇంటికి తాళాలు వేసుకుని వెళ్లిపోయారు. ఇది గమనించిన ఆ యువతి ప్రియుడి ఇంటి ముందు ఆందోళనకు దిగింది. ఈ విషయంపై స్థానిక సీఐ వంశీనాథ్ను ప్రశ్నించగా యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# దేవాలయ జీర్ణోద్దరణ ఏర్పాట్ల పరిశీలన



**మహానంది, ఆగష్టు 7, ప్రభాతవార్తః** మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలోని శ్రీకాశీ విశ్వేశ్వరదేవాలయ జీర్ణోద్ధరణకు సంబంధించిన పనుల ఏర్పాట్లను మహానంది ఆలయ ఈవో ఎం శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ పనులు త్వరగా మొదలుపెట్టి పూర్తిచేస్తామన్నారు. అనంతరం బాలలం మొదలుపెట్టుటకు కాంట్రాక్టరు, మరియు వేదపండితులు రవిశంకర్ అవధాని గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.